
నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 04, అక్టోబర్ 2024 16 పేజీలు





# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం స్పష్టం

16లో...



# కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**కట్టంగూర్, అక్టోబర్ 3,ప్రభాతవార్త:** కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ప్రారంభించిన కుటుంబ డిజిటల్‌కార్డు సర్వే కార్యక్రమాన్ని తనిఖీచేశారు.

16లో...

# తరచూ పేలుతున్న.. రియాక్టర్లు

- నిబంధనలకు నీళ్ళొదులుతున్న ఫార్మాకంపెనీలు
- కాలుష్య కోరల్లో పల్లెలు
- కంపెనీల నిర్వహకులతోనే మిలాఖత్ అవుతున్న అధికారులు
- విషం చిమ్ముతున్న ఫ్యాక్టరీలు
- భూగర్భ జలాల్లోకి వ్యర్థ రసాయనాలు
- మామూళ్ళ మత్తులో జోగుతున్న నియంత్రణ మండలి
- జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్
- టాస్క్‌ఫోర్స్ కమిటీ ముందు హాజరు కావాలని కంపెనీలకు నోటీసులు



2లో..

## గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు

వివరాలు 2లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** ఫార్మా కంపెనీలు నిబంధనలకు నీళ్ళొదులుతూ ఫ్యాక్టరీల నుంచి విషం చిమ్ముతుండడంతో కాలుష్య కోరల్లో చిక్కుకుని ప్రజలు అల్లాడుతున్నారు. రసాయన పరిశ్రమలు నుంచి తరుచూ లీకేజీల అవుతుండడంతో ఫార్మా కంపెనీల్లో పనిచేసే కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురై మంచాన పడ్డ సంఘటనలు ఉన్నాయి. జిల్లాలోని పోచంపల్లి, చౌటుప్పల్, బీబీనగర్, బొమ్మలరామారం, భువనగిరి మండలాల పరిధిలో ఫార్మాసిటికల్ కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. చౌటుప్పల్, పోచంపల్లి మండలాల పరిధిలో కొనసాగుతున్న కొన్ని రసాయన పరిశ్రమల నుంచి కాలుష్యం విచ్చలవిడిగా వెదజల్లుతుంది.



# పావలా వడ్డీ.. అందేదెప్పుడో?

- చండూరు మున్సిపాలిటీకి చేరని పావలా వడ్డీ
- మూడేళ్లుగా అందని వడ్డీలేని రుణబకాయి

**చండూరు, ప్రభాతవార్త:** స్వశక్తి మహిళలను రుణ విముక్తి చేయడంతోపాటు ఆర్థికంగా ఆదుకునేందకు ప్రవేశపెట్టిన పావలా వడ్డీ వారి ఖాతాల్లో చేరడం లేదు. కొన్నేళ్లుగా పావలా వడ్డీరాక మహిళా సంఘాల సభ్యులకు ఎదురు చూపులే దిక్కయ్యాయి.

16లో...




2లో..

# దసరాకు ప్రత్యేక బస్సులు



- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు
- 639 ప్రత్యేక బస్సులు నడిపేందుకు నిర్ణయం
- ఈనెల 11న ఎక్కువ ప్రత్యేక బస్సులు నడపనున్న అధికారులు
- ప్రయాణికుల రద్దీని అధిగమించేందుకు చర్యలు

**ప్రభాతవార్త సూర్యాపేట:** బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వము దసరా సెలవులు ప్రకటించింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య పెరిగింది. మహిళలతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు రద్దీగా ఉంటున్నాయి. ప్రయాణికులు నిలబడి ప్రయాణిస్తున్న సంగతి తెలిసిందే. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం

# తరుచూ పేలుతున్న రియాక్టర్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

రియాక్టర్ల వద్ద తరుచూ లీకేజీలు తలెత్తి విష వాయువులు విడుదల అవుతున్నాయి. రియాక్టర్‌లు పేర్లు భారీ ప్రమాదాలు సంబవిస్తున్నాయి. ఈ సంఘటనలో అనేకమంది కార్మికులు నిండి ప్రనాలు గాలిలో కలిసిన కనీసం వారికి పరిహారం చెల్లించడానికి సదరు ఫార్మా కంపెనీలు ముందుకు రాకపోవడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు లేకపోలేదు. గత సంవత్సరం చోటు చేసుకున్న ప్రమాదాల్లో చౌట్పుల్, పోచంపల్లి మండలాల్లో సుమారుగా పదిమంది కార్మికులు మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయి. చౌటుప్పల్ మండలంలో లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, ఆరెగూడెం, ఎస్.లింగోటం, మందోళ్ళ గూడెం, జైకేసారం, నేలపట్ల, తంగడపల్లి, చౌటుప్పల్, దేవలమ్మనాగారం, మల్కాపురం, కొయ్యగూడెం, ఎల్లగిరి, ధర్మోజిగూడెం, తూప్రాన్‌పేట, పోచంపల్లి మండలంలోని దోతిగూడెం, అంతమ్మగూడెం, భద్రకాళి కాలనీ తదితర గ్రామాల్లో రకరకాల పరిశ్రమలు ఏర్పాటయ్యాయి, ఆయా పరిశ్రలు వదులుతున్న కాలుష్యానికి హద్దులే లేకుండా పోయింది. పరిశ్రమల కారణంగా మండలంలో ఉన్న 26 గ్రామపంచాయతీలతో పాఉట మున్సిపాలిటీలో ఉన్న 5 గ్రామాలు పూర్తిగా కలుషితంగా మారుతుండడంతో ప్రజలు తీవ్ర అనారోగ్యానికి తరుచూ గురవుతున్నారు. ఈ బాధల నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిలకు స్థానిక ప్రజలు లిఖితపూర్వకంగా విన్నవించుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న రసాయన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ, ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేశారు. యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్‌జెండగే గత 22న పోచంపల్లి మండలంలోని దోతిగూడెం గ్రామాల గల రసాయన కంపెనీలను తనిఖీ చేసిబందిత అధికారులకు నివేదికలు పంపించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఫార్మా కంపెనీలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు హైద్రాబాద్‌లోని సనత్‌నగర్‌లో గల కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో పూర్తి వివరాలతో హాజరు కావాలంటూ సంబంధిత ఫార్మా కంపెనీలకు లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారు. కాగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలు విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. ఫలితంగా ప్రజలు శ్వాసకోశ వ్యాధుల భారిన పడుతున్నారు. పరిశ్రమలు ఏర్పాటైతే ఉపాధి అవకాశాలు దక్కి యువతకు చేదోడు వాదోడుగా ఉంటుందని ఆశించినా, కాలుష్య కాసారాలతో పల్లెల ఉనికే దెబ్బతినే స్థితికి వచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా రసాయన గ్రామాల సమీపాన వదులుతుండడంతో పర్యావరణం దెబ్బతింటోంది. రసాయన పరిశ్రలు పెడితే భూములు పాడవుతాయని, ఉపాధి కోల్పోతామని ప్రతిఘటించిన ప్రజలు నేడు మా ప్రాణాలు కాపాడండి మహాప్రభో .. అంటూ వేడుకుంటున్నారు. ఇది రసాయన పరిశ్రమలు వెలిసిన యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, భూధాన్‌పోచంపల్లి మండలాల్లోని ప్రజలు నిత్యం ఎదురుకుంటున్న దుర్భర పరిస్థితి. కంపెనీలు ప్రాణాలు నిలిపే సంజీవవనులు ..! ఔషధాలతో వ్యాధులను నియంత్రించే ప్రాణరక్షకాలు ..! ఇదంతా ఒకవైపైతే మరోవైపు కొన్ని ఫార్మా కంపెనీలు కాలుష్య కాటుతో ప్రాణాలు తీసుకున్నాయి. నిబంధణలకు నీళ్ళొదలి .. ఫార్మా వ్యర్ధాలను భూమిలోకి వదిలి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. రసాయన వ్యర్ధాలు భూమిలోకి ఇంకి జీవధారగా ఉండాల్సిన పాతాళగంగాహాలహలంగా మారుతోంది. చూసి చూడని కాలుష్య నియంత్రణ మండలి నిర్వాకంతో పదుల సంఖ్యలో పల్లెలు కాలుష్యకోరల్లో చిక్కుకుని అల్లాడుతున్నారు. బోర్ల నుంచి బుసలు కొడుతున్న విషపు జలాలు ఎంతటి స్థాయిలో పాతాళగంగను గరళంగా మారుస్తున్నాయో వివరించేందుకు పోచంపల్లి, చిట్యాలు, చౌటుప్పల్, బీబీనగర్, భువనగిరి మండలాల్లోని చాలా గ్రామాల్లో ఎటు చూసిన ఫార్మావ్యర్ధాలే కనిపిస్తున్నాయి. కంపెనీల సమీపంలోని గ్రామాల ప్రజలు జల, వాయు కాలుష్యంతో కీళ్ళనొప్పులు ,శ్వాసకోశ, మూత్రపిండాల సమస్యలతో పాటు అంతుచిక్కని వ్యాధులతో సతమతమవుతున్నారు. ఫార్మా కంపెనీలు యధేశ్చగా రసాయన వ్యర్ధాలను భూమిలోకి వదలడంతో భూగర్భజలాలు విషతూల్యంగా మారిపోతున్నాయి. బోర్ల నుంచి నీరు పూర్తిగా రసాయనాలతో నిండిపోయింది. నీటితో నురగలు, తెట్టు ఏర్పడుతుంది.

**-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు**

రసాయన పరిశ్రమల దుర్మార్గాలపై స్థానికులు, రైతులు ఇప్పటికే అనేక రకాలుగా ఫిర్యాదులు చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి అధికారులందరికి ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం శూన్యమనే చెప్పారు. ఫిర్యాదులు వచ్చిన సమయంలోనే కొద్దిపాటి హడావుడి చేస్తున్న అధికారులు ఆ తరువాత మాత్రం పట్టించుకున్న పాపన పోవడం లేదు. పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాల్సిన బాధ్యత కలిగిన అన్ని శాఖల అధికారులకు సంబంధిత పరిశ్రమల నుంచి ఏదో ఒక రూపంలో మామూళ్ళు అందుతాయి. అందుకే వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులకు తోడుగా స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీలు, పలుకుబడి కలిగిన వ్యక్తులు సైతం కంపెనీల మామూళ్ళకు అలవాటు పడి గ్రామాలను నాశనం చేసేందుకు సహకరిస్తున్నారే ఆరోపణలు ఉన్నాయి.

**-వ్యర్ధాల తరలింపు మాఫియా ఏజెంట్లు స్థానికులే**

ప్రతి సందర్భంలోనూ కంపెనీల్లోని బోర్లలోకి వ్యర్ధాలను వదిలితే స్థానికంగా భూగర్భ జలాలన్ని కలుషితమవుతాయి. దీంతో యాజమాన్యాలు తమ చేతులకు మట్టి అంటకుండానే పని ముగించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా స్థానికంగా ఉన్న కొంతమందిని ఏజెంట్లుగా నియమించుకుని వారి ద్వారా ట్యాంకర్లతో వ్యర్ధాలను బయటకు తరలిస్తున్నారు. ఒక్కో ట్యాంకర్‌కు రూ.80వేల నుంచి రూ.1లక్ష వరకు చెల్లిస్తున్నారని సమాచారం. ఇలా పరిశ్రమ సామర్ధ్యం మేరకు ప్రతి నెలలో 3-5 ట్యాంకర్ల వ్యర్ధాలు వెలువడనున్నాయి. వ్యర్ధాలను తరలించేందుకు నియమితులైన స్థానికులు లక్షల రూపాయలు ఆర్జిస్తూ రసాయన పరిశ్రమలకు వత్తాసు పలుకుతుంటారు. ప్రమాదకరమైన వ్యర్ధాలను ట్యాంకర్లతోనే రాత్రి వేళల్లోనే బయటకు తీసుకుని వచ్చి నీటికాలువల్లో లేదంటే నిర్మాణుష్యమైన ప్రాంతాల్లో పారబోస్తున్నారు. వ్యర్ధాలు తరలించే వ్యక్తులు పెద్ద మాఫియాగా మారారు.



## దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మ

నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త

హీరెకార్ రమేష్ జి కౌన్సిలర్ ఆధ్వర్యంలో హిల్ కాలనీ మెయిన్ బజార్ మున్నా కాంప్లెక్స్ వద్ద దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఎంగిలిపూల బతుకమ్మను ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఆడి పాడి ఎంతో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్, నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ నాగరాణి విక్రమ్, మాలే వల్లపురెడ్డి, మంద సంజీవయ్య, వర్తక సంఘం మాజీ అధ్యక్షులు మంచికంటి కిషోర్, హరి, మాయకూటి నాగార్జున, మున్నా, సర్వరెడ్డి, డిపిఓ రామ్మోహన్ రాజు, భూషరాజుల కృష్ణయ్య (కాటు కృష్ణ) సభావత్ వెంకోజీ, లావూరి దేశ్య నాయక్, అడ్వకేట్ మాయకోటి వినోద్, యోహన్, మాయకోటి శంకర్, ఈరే కార్ అశోక్, కోలాటం పంతులమ్మ రేణుక, అంగన్‌వాడీ సుధా, శారద, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీలో డిజిటల్ కార్డుల సర్వే ప్రారంభం

నాగార్జునసాగర్ 03 ప్రభాతవార్త



నందికొండ మున్సిపాలిటీలోని 11వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న డిజిట్ కార్డుల కుటుంబ సర్వే గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ పిడి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ కార్డుల సర్వే పైలెట్ ప్రాజెక్టును నందికొండ మున్సిపాలిటీలో 11వ వార్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల వివరాలు ఫోటోలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, పెద్దవూర తహసీల్దార్ సరోజ, ఆర్ఐ దండ శ్రీనివాస్‌రెడ్డి, నవీన్, శ్రీను, మహేష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దసరాకు ప్రత్యేక బస్సులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం కల్పించడంతో బస్సులన్నీ మహిళతో నిండిపోతున్నాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దసరాకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ నిర్ణయించింది. దసరా తెలంగాణ పండుగ కావడంతో సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామలకు చేరుకుంటారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సవాలతో దసరా వేడుకలను జరుపుకోనున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఈనెల ఒకటి నుంచి నడుపుతున్నారు. ఈ నెల 11 వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడిపేందుకు నిర్ణయించారు. ఈ నెల ఒకటి నుంచి 11వరకు 448 బస్సులు నడపనున్నారు. 3,4,8 తేదిలలో మాత్రం బస్సులు నడవరు. తిరుగు ప్రయాణంలో ఈ నెల 13 నుంచి 16 వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 191 ప్రత్యేక బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు కార్యచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు బస్సు డిపోలు ఉన్నాయి. అయితే ఆయా బస్సుడిపోల నుంచి హైదరాబాదు కూడా బస్సులను నడిపేందుకు రంగం సిద్ధం చేశారు. యాదగిరి గుట్ట బస్సు డిపో నుంచి 59 ప్రత్యేక బస్సులు, దేవరకొండ డిపో నుండి 62 ప్రత్యేక బస్సులు, సూర్యాపేట డిపో నుండి 87 ప్రత్యేక బస్సులు, కోదాడ నుండి 45, మిర్యాలగూడ నుండి 84, నార్కట్‌పల్లి నుండి 37, నల్గొండ నుండి 74 ప్రత్యేక బస్సులు నడిపేందుకు నిర్ణయించారు. తిరుగు ప్రయాణంలో యాదగిరిగుట్ట డిపో నుండి 32 బస్సులు, దేవరకొండ నుండి 32, సూర్యపేట నుండి 37, కోదాడ నుండి 14, మిర్యాలగూడ నుండి 34, నార్కట్‌పల్లి నుండి 12, నల్గొండ నుండి ఆర్‌టిసి బస్సులు తిరుగు ప్రయాణంలో నడిపేందుకు అధికారులు కార్యచరణ రూపొందించారు. ఈ నెల 11న ఎక్కువగా 125 బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈనెల 11న ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అత్యధికంగా బస్సులు వివిధ ప్రాంతాలకు నడపనున్నారు. అదే విధంగా ఆయా డిపోల నుంచి రోజు తిరిగే 516 సర్వీసులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారము నడుపుతారు. దసరా బతుకమ్మ పండుగ సందర్భంగా 639 ప్రత్యేక బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకున్నామని ఆర్టీసి అధికారులు తెలిపారు. ప్రత్యేక బస్సులు వివరాలను తెలుసుకునేందుకు సంప్రదించాల్సిన మొబైల్‌నెంబర్స్ అందుబాటులో ఉంచారు. ఆయా డిపోలలో మొబైల్ నెంబర్స్ ఏర్పాటు చేశారు. ఎక్కువగా పట్టణ ప్రాంతాలకు బస్సులను నడపనున్నారు. సూర్యాపేట,కోదాడ, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నకిరేకల్, తుంగతుర్తి, నల్గొండ, భువనగిరి, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్ తదితర ప్రాంతాలతో పాటు ఆయా డిపోల నుండి హైదరాబాదు కూడా బస్సులు నడిపేందుకు తెలంగాణ ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. దసరా తెలంగాణ ప్రాంతంలో అత్యంత ఘనంగా జరుపుకుంటారు. దసరా పండుగకు కుటుబసభ్యులు, బంధువులు, స్నేహితులు గ్రామాల్లో,పట్టణాల్లో కలుసుకుంటారు. ప్రభుత్వం సెలవులు కూడా 12రోజులపాటు ప్రకటించడంతో విద్యార్థులు, యువకులు స్వగ్రామాలకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అంత కలుసుకొని ఆనంద ఉత్సవాలతో దసరా వేడుకలను జరుపుకుంటారు. మహాలక్ష్మి పథకము ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రద్దీని తట్టుకునేందుకు బస్సుల సంఖ్యను కూడా పెంచింది. ప్రతి డిపోకు అదనంగా బస్సులను కేటాయించింది. దీంతో రద్దీని తట్టుకునే అవకాశం కలిగింది. భవిష్యత్తులో ప్రతి డిపోకు మరిన్ని బస్సులను కేటాయించేందుకు ప్రభుత్వం ప్రణాళికను సిద్దం చేస్తుంది. ప్రత్యేక బస్సులను నడుపుతుండడంతో ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ప్రారంభమైన దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు

బీబీనగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

దసరా ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. గురువారం నుంచి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు కొనసాగనున్నాయి. మండల కేంద్రంతో పాటు కొండమడుగు, రాఘవాపురం, రాయరావుపేట, వెంకిర్యాల, మగ్దుంపల్లి, గూడూరు, వెంకిర్యాల, జైనపల్లి, అన్నంపట్ల, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవాలను జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆయ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. గురువారం నుంచి 13వ తేదీ ఆదివారం వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. మూడో తేదీ గురువారం బాలత్రిపుర సుందరి దేవి, 4వ తేది శుక్రవారం శ్రీ గాయత్రిదేవిగా, శనివారం అన్నపూర్ణాదేవిగా, ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, సోమవారం శ్రీ మహా దండి దేవి, మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవిగా, బుధవారం సరస్వతి దేవీగా, గురువారం శ్రీ దుర్గాదేవిగా, శుక్రవారం శ్రీ మహిషా



సురమర్దిని దేవీగా, ఈ నెల 12న విజయదశమి సందర్భంగా శ్రీ రాజ రాజేశ్వరీ దేవిలా వివిధ రూపాల్లో భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. అనంతరం ఈ నెల 13న అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీల ప్రతినిధులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమార్చన, ప్రత్యేక అభిషేకాలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఉత్సవ కమిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టాహాసంగా దుర్గాదేవి నవరాత్రోత్సవాలు ప్రారంభం

చౌటుప్పల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రోత్సవాలు గురువారం కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం-లత దంపతులతో పాటు, బొబ్బిళ్ళ మురళి-సంధ్య, మొగుదాల రమేష్-సాహితీ, కామిశెట్టి చంద్రశేఖర్గుప్తా, పోలోజు శ్రీలత-శ్రీనివాసచారి దంపతులు, తూర్పాటి నర్సింహా, బొడిగె బాలక్రిష్ణగౌడ్, పోలోజు శ్రీధర్బాబు, ఉప్పల కృష్ణ-కుసుమ, కాసుల వెంకటేశం, ఊడుగు మల్లేశం, చెరుకు లింగస్వామి, బొబ్బిళ్ళ ధనేష్కుమార్-సుజాత, బొబ్బిళ్ళ శ్రీరాములు, గోశిక రవి, సామిడి రాఘవరెడ్డి, ఊడుగు వెంకటేశం, రాజపేట అశోక్, మొగుదాల వెంకటేశం, వర్కాల రవి, పస్తం గంగరాములు, ఊడుగు రమేష్, ఆవుల ఏసు, ఉప్పల కేదారేశ్వర్, మునుకుంట్ల అంజయ్య, మారు సంగమేశ్వర్, గోశిక పురుషోత్తం, కందగట్ల ఆనంద్, చింతకింది గణేష్, ఉప్పల దీపిక, మామిడి వెంకటమ్మ తదితరులున్నారు.

## చౌటుప్పల్ సివిల్ ఆస్పత్రికి కాయకల్ప అవార్డు

చౌటుప్పల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త



చౌటుప్పల్ సివిల్ ఆస్పత్రికి కాయకల్ప అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆస్పత్రి సూపరిండెంట్ డా॥అలివేలు గురువారం హర్షం వ్యక్తం చేస్తూ భోజన విరామ సమయంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో కలిసి ఆస్పత్రి ముందు వేడుకలను నిర్వహించారు. ఆస్పత్రిలో నిర్వాహణలో పరిసరాల్లో పచ్చదనం, పారిశుద్యం నిర్వాహణ; ఆస్పత్రిలోని టాయిలెట్స్, వార్డులు, ఆపరేషన్ థియేటర్, ఫార్మసీలో ల్యాబ్లలతో జరిగే వైద్య పరీక్షల సమయంలో అను సరిస్తున్న సురక్షిత విధానాలు, బయో మెడికల్ వేస్ట్ నిర్వాహణ తదితర అంశాల్లో మెరుగైన సేవలు అందించడంతో అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రాంనగర్కు చెందిన శ్యామల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, దాహన సంస్కరణల నిమిత్తం ప్రముఖ న్యాయవాది చెరుకు శివకుమార్ తనవంతు సహాయంగా సమకూర్చిన ఆర్థిక సహాయంను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల లింగ స్వామి, శ్యామల సుజాత, మంజుల, సన్నీ, నర్సింహ తదితరులున్నారు.



## ఘనంగా దేవినవరాత్రులు ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 3:



దేవినవరాత్రుల ఉత్సవాలు హాలియాలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. హాలియాలోని వెంకటేశ్వరస్వామి, షిరిడీ సాయిమందిరం, సీతారామచంద్రస్వామి ఆలయం, బొడ్డాయి బజార్లో ఆయా మండపాల్లో అమ్మవారు మొదటి రోజు బాలత్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చింది. ఆయా మండపాల నిర్వాహకులు విద్యుత్ కాంతులతో మండపాలను శోభాయానంగా అలంకరించారు. హాలియా మున్సిపాల్ చైర్పర్సన్ యడవల్లి అనుపమనరేందర్రెడ్డి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదే విధంగా నవరాత్రులను పురస్కరించుకొని యువకులు భవాని మాత మాలలను దరించారు. కార్యక్రమంలో తేలపోలు శేఖర్, చిట్టిపోలు యాదగిరి, సక్రునాయక్, శివకుమార్, మేడేపల్లి మోహన్రావు, రాఘవాచార్యులు, వెంకటాచార్యులు, విజయ్, హరిబాబు, మనోజ్పాండే తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న అలుగుబెల్లి మహేందర్రెడ్డి

**కేతేపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కేంద్రంలో శ్రీశ్రీశ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహపూజా కార్యక్రమంలో టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు రిటైర్డ్ లెక్చరర్ దేవాలయ కమిటి అధ్యక్షుడు అలుగుబెల్లి కేశవరెడ్డి, రిటైర్డ్ ఎస్సై జిల్లా కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి జగన్మోహన్రెడ్డి, విగ్రహదాత టీచర్ పిల్లలమర్రి రమేష్, అలుగుబెల్లి యాదగిరిరెడ్డి, అక్కినపల్లి సోమయ్య, గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్తో వ్యక్తి మృతి

చండూరు రూరల్,3అక్టోబర్,ప్రభాతవార్త:



ట్రాన్స్ఫార్మర్ రిపేర్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన చండూరు మండల పరిధిలోని కస్తాల గ్రామ పంచాయతీలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గ్రామపంచాయతీలో గల మెండువారి గూడెం గ్రామానికి చెందిన మల్లారెడ్డి(42)అనే వ్యక్తి తన పొలం పక్క చెల్కలో ట్రాన్స్ ఫార్మర్ను రిపేర్ చేస్తుండగా విద్యుత్షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని భార్య మెండు రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపారు.మృతదేహాన్ని శవపరీక్షకోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మద్యానికి బానిసై వలస కార్మికుడు మృతి

మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం సామ్య తండా శివారులో గురువారం వలస కార్మికుడు మృతదేహం లభ్యమైనట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐపల్లి లోకేష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఏపిలోని బాపట్ల జిల్లా చిన్నగంజా గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్అలీ (37)కొద్ది రోజుల క్రితం తోటి గ్రామస్తులతో కలిసి మిర్యాలగూడ మండలం తుంగపాడ్ శివారులోని సంగం డైరీలో కూలి పనులు చేసేందుకు వచ్చాడని తెలిపారు. అక్కడే డైరీ వాళ్ళు ఏర్పాటు చేసిన షెల్టర్లో ఉంటున్నారు. మద్యానికి బానిస అయిన మృతుడు గత నాలుగు రోజులుగా సకాలంలో ఆహారం కూడా తీసుకోకుండా పూర్తిగా మద్యం సేవిస్తున్నాడని, ఈ క్రమంలో బుధవారం తాను గ్రామానికివెళ్తున్నట్లుగా తోటి స్నేహితులకు చెప్పి బయటకు వెళ్లిపోయాడని వారి గ్రామానికి చెందిన కూలీలు తెలిపినట్లు చెప్పారు. కాగా గురువారం సామ్యతండా గ్రామానికి చెందిన చుండి సురేష్ గ్రామానికి వెళుతుండగా బీడు పొలంలో మృతదేహాన్ని పరిశీలించిన అనంతరంపోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, తోటి గ్రామస్తులుఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య మెహరీష్, కుమారులు భాషా, సల్మాన్లు ఉన్నట్లు తెలిపారు.కాగా రెండు సంవత్సరాల క్రితమే వారు మృతుడు ఉస్మాన్ నుండి విడిపోయి వేరే ఉంటున్నట్లుగా తెలిపారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



మున్సిపల్ కేంద్రంలోని గాంధీ నగర్లో బుధవారం రాత్రి ఉరి వేసుకుని మరణించిన ఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ కే.భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గాంధీ నగర్కు చెందిన చిలుక శ్రీకాంత్(22) గత కొద్ది రోజులుగా తన మేనమామ కూతురిని ప్రేమించగా వారి కుటుంబ సభ్యులు తమ పెళ్లికి ఒప్పుకుంటారో లేదో అని మనస్థాపనతో తన తల్లి బతుకమ్మ ఆడుతున్న సమయంలో ఇంట్లో ఎవ్వరు లేనిది చూసి సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలియజేశారు.

## ఆకుపాములలో గొర్రెపోతుల చోరీ

మునగాల ప్రభాతవార్త:

గుర్తు తెలియని వ్యక్తులు గొర్రెపోతును చోరీ చేసిన సంఘటన మునగాల మండలంలోని ఆకుపాములలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆకు పాముల గ్రామానికి చెందిన మొలక గొర్ల మట్టయ్య గత 14వ తేదీన వర్షం వస్తుండడంతో తన యొక్క జీవాలను దొడ్డి వద్ద ఉన్న సీసీ రోడ్డుపై తోలగా గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 11 కేజీలు ఉన్నటువంటి గొర్రెపోతును చోరీకి గురైనట్లు తెలిపారు. చుట్టుపక్కల ఎంత వెతికినా దొరకపోవడంతో నేడు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలి

**కోదాడ (ప్రభాతవార్త):** దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, దాడులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్కే మూర్తి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సిటీ సివిల్ కోర్టులో న్యాయవాది షేక్ కలీంపై ఒక కేసులో ప్రత్యర్థులుగా ఉన్న వారు గత నెల 29వ తేదీన దాడికి పాల్పడడాన్ని నిరసిస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి, కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులపై పోలీసులు, కక్షిదారులు, ఇతర వ్యక్తులు వరుసగా దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి పరంగా నిక్కచ్చిగా వ్యవహరించే న్యాయవాదులపై దాడులు జరగడం దురదృష్టకరమని అన్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడులకు పాల్పడే వ్యక్తులపై ప్రభుత్వాలే కఠిన చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, కాకర్ల వెంకటేశ్వర రావు, పాలేటి నాగేశ్వరరావు, రంజాన్ బాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, ఏదుల కృష్ణయ్య, శ్రీదేవి, ఉయ్యాల నరసయ్య, పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో జీవన విధానంలో మార్పులు

**కోదాడ (ప్రభాతవార్త):** ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌తో మానవ జీవన విధానంలో మార్పులు వచ్చాయని సాయి సాధు పేర్కొన్నారు. గురువారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ థర్డ్ ఇయర్ సిఎస్‌సి విద్యార్థినులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా బి.సాయి మధువు పాల్గొని విద్యార్థులకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ భవిష్యత్తులో ఈ టెక్నాలజీ మన జీవితంలో ఒక ముఖ్యమైన భాగం కానుందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వచ్చిన తర్వాత మానవ జీవన విధానంలో ఎన్నో మార్పులు వచ్చాయని విద్యార్థులకు వివరించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఎలా



నేర్చుకోవాలో మూడు రోజులపాటు విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరన పి.గాంధీ, సిఎస్సి హెచ్‌వోడీ స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలు

**మునగాల (ప్రభాతవార్త):** దేవీ నవరాత్రి ఉత్సవాల భాగంగా మునగాల మండల పరిధిలో పలు గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారిని పలుకుడల్లో దేవాలయాల్లో ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు చేపట్టారు. తొమ్మిదిరోజులపాటు అమ్మవారికి పలు అలంకరణలతో రోజురోజుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అర్చకులు కందాల శ్రీనివాసచార్యులు, వారణాసి భాస్కర్ చార్యులు



తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

## ప్రాంతీయ పశువైద్యశాలలో ఉచిత పశు ఫలదీకరణ శిబిరం

**కోదాడ (ప్రభాతవార్త):** స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో గురువారం ఉచిత పశు ఫలదీకరణ శిబిరాన్ని జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులు ఈనిన నెలరోజుల నుండి 90 రోజుల లోపు సూడి మోయాలని, అలాగే తొలిపద్దలు మూడు సంవత్సరాలకే చూలు నిలవాలని, లేకపోతే మేత ఖర్చు అధికమై రైతులకు పశువులు భారమవుతాయని సూచించారు. అనంతరం జిల్లా పశువైద్యాధికారి ఎదలో ఉన్న ఒక గేదెకు కృత్రిమ గర్భధారణ చేశారు. ఈ శిబిరంలో సూర్యాపేట కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకన్న, చిలుకూరు, కోదాడ, కట్టకొమ్ము గూడెం పశువైద్యులు డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ మధు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ వినయ్, పశువైద్యులు, సిబ్బంది సాయి కృష్ణ, ఖాన్ రాజు ప్రశాంత్, కిరణ్, గోపాలమిత్రులు సాగర్, వెంకటేశ్వర్లు, నజీర్ ఇంటాస్, ఎలాంకో, వెట్ ఇండియా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**నడిగూడెం,అక్టోబర్03, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా వేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. షరతులు వర్తింపజేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లా, మండల స్థాయిల్లో ఎంతమంది రుణాలు తీసుకున్నారో, ఎంతమందికి రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. గత నెలలో కురిసిన వర్షాలకు, వరదలకు పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని అన్నారు. ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి నేటికి అమలు చేయలేదని అన్నారు. ఆరు గ్యారెంటీలు కూడా సక్రమంగా అమలు జరగడం లేదని అన్నారు. రూ.500ల గ్యాస్ అర్హులందరికి అందలేదని అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ విషయంలో షరతులు విధించవద్దని కోరారు.

## వైభవంగా దేవీ నవరాత్రి వేడుకలు ప్రారంభం

**కోదాడ (ప్రభాతవార్త):** స్థానిక కోదండ రామాలయంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహకుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు ప్రారంభించారు. తెల్లవారు జామునే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ఉత్సవ



మూర్తిని ప్రతిష్ఠించి ప్రత్యేక అలంకరణ చేశారు. వందలాదిమంది మహిళా భక్తులు కుంకుమ పూజలను భక్తితో నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్ నిర్వాహకులు పైడిమర్రి నారాయణరావు, వందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, రంగా కోటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో బ్రతుకమ్మ వేడుకలు

**వెంకటాపూర్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే బ్రతుకమ్మ వేడుకలు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నారు. మహిళలు, పిల్లా పాపలతో కలిసి ఎంగిలి పూల బ్రతుకమ్మను తీరొక్క పూలతో, రంగు రంగుల పూలతో పేర్చి, బ్రతుకమ్మ పాటలు పాడుతూ బ్రతుకమ్మను భక్తితో కొలిచి బొడ్డాయి వద్ద బ్రతుకమ్మను వేసి ప్రసాదం పంపిణీ చేశారు.

# కోదాడ వార్త



## మండలంలో ఘనంగా దేవీనవరాత్రుల వేడుకలు

**నడిగూడెం,అక్టోబర్03, (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాలలో గురువారం దేవీనవరాత్రుల వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గాదేవి మొదటి రోజు బాలత్రిపురసుందరదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. పురోహితులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలను చేపట్టారు. నడిగూడెం, రామాపురం చాకిరాల, రత్నవరం, వల్లాపురం, సిరిపురం, తదితర గ్రామాలలో శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లల్లో మండపాలను నిర్వహించి దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వేడుకలను ప్రారంభించారు. ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు 9 రోజుల పాటు వేడుకలను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## గాలి వానకు నేలకొరిగిన చెట్లు

**నడిగూడెం,అక్టోబర్03, (ప్రభాతవార్త) :**





మండలంలో బుధవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు భారీ వర్షానికి రహదారులకు ఇరువైపులా ఉన్న చెట్లు నేలకు ఒరిగాయి. ఒక్కసారిగా గాలితో కూడిన వర్షం రావడంతో ప్రజలు భయాందోళనకు చెందారు. మండలంలోని పలు గ్రామాలకు వెళ్ళే రహదారులపై చెట్లు విరిగిపడ్డాయి. రాకపోకలకు ఇబ్బంది కలిగింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. మధ్యరాత్రి 1 గంటకు విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్‌ను పునరుద్ధరించారు. రత్నవరం వద్ద కాజ్వే దెబ్బతిన్నది. అలుగుపోయడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఇప్పటికి రహదారులపై చెట్లు అదేవిధంగా ఉన్నాయి. తొలగించకపోవడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఎస్సై అజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని చెట్లను తొలగించే పనులను చేపట్టారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రహదారులపై ఉన్న చెట్లను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## సెలవుపై వెళ్ళిన పంచాయతీ కార్యదర్శులు

**-ఉన్న కార్యదర్శులకు అదనపు బాధ్యతలు**

**నడిగూడెం,అక్టోబర్03, ప్రభాతవార్త :** మండలంలో 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 5 గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు సెలవుపై వెళ్లడంతో ఉన్న కార్యదర్శులకు అదనపు బాధ్యతలను అప్పగించారు. ప్రత్యేక అధికారుల పాలనలో అవస్థలు నెలకొన్న సమయంలో ఉన్న కార్యదర్శులకు అదనపు బాధ్యతలు ఇవ్వడంతో గ్రామాల్లో పనులు కుంటుపడుతున్నాయి. కొందరు కార్యదర్శులు నెల నుంచి రెండు నెలల వరకు సెలవులు పెట్టి వెళ్ళినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. చాకిరాల, రామాపురం, కేశవాపురం, రామచంద్రాపురం, నారాయణపురం గ్రామపంచాయతీల కార్యదర్శులు సెలవుపై వెళ్ళారు. నడిగూడెం కార్యదర్శి సెప్టెంబర్ 30న ఉద్యోగ విరమణ పొందారు. రత్నవరం కార్యదర్శికి నడిగూడెం కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. గ్రామాల్లో రోజురోజుకు పనుల సంఖ్య పెరుగుతుంది. ఉన్న సిబ్బంది పనులు పూర్తి గావించడంలో ఇబ్బందులు పడుతున్నారు. కార్యదర్శిల బాధ్యతలు పక్క గ్రామాలకు చెందిన వారు నిర్వహిస్తుండడంతో పూర్తిస్థాయి అజమాయిషి లేకుండా పోయింది. దీంతో గ్రామాల్లో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. పంచాయతీకార్యదర్శులంతా విధులు చేరితో తప్ప గ్రామాల్లో పనులు వేగవంతంగా జరిగే అవకాశం ఉంది. లేనిపక్షంలో అభివృద్ధి పనులతో పాటు రోజువారీ నిర్వహించే పనులు కూడా వెనుకపట్టుపట్టే అవకాశం ఉంది.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

తలపై గాయాలు ఉండడంతో ఎవరైనా కొట్టి చంపారా లేదా కిందపడి మృతి చెందాడా అనుమానం?





**దేవరకొండ, అక్టోబర్ ౦3,ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డులో ఉన్న గ్రీన్ గార్డెన్ బార్ అండ్ రెస్టారెంట్‌లో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మండలంలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన అంకూరి బుచ్చయ్య (34) గ్రీన్ గార్డెన్ బార్ అండ్ రెస్టారెంట్‌లో పని చేసుకుంటూ జీవనం సాగించే బుచ్చయ్య బుధవారం రాత్రి అక్కడే నిద్రించి తెల్లారేసరికి శవమై పడి ఉన్నాడు. అక్కడే ఉన్న కొంతమంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. అయితే తలపై గాయాలు ఉండడంతో ఎవరైనా కొట్టి చంపారా, లేదా కిందపడి మృతి చెంది ఉంటాడనే భావనతో కుటుంబ సభ్యులు, పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రీన్ గార్డెన్ బార్ అండ్ రెస్టారెంట్‌లో మృతుడు బుచ్చయ్యతోపాటు కొంతమంది కూడా అక్కడే నిద్రించారని సమాచారం, ఆ సమయంలో గ్రీన్‌గార్డెన్ బార్ అండ్ రెస్టారెంట్‌లో సిసి కెమెరాలు లేకపోవడం, ఒక్కొక్కరు ఒక విధంగా చెప్పడంతో అనుమానం వ్యక్తం అవుతుంది. మృతునికి భార్య ఉంది. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్షల కొరకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త*



చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం పార్కింగ్ స్థలంలో సుమారు 46 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయాన్ని గమనించిన సీనియర్ అసిస్టెంట్ ఎన్. ఇంద్రసేనారెడ్డి ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై డింక్రాంతి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొడం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతి తాలూకా ఎవరైనా గుర్తుపడితే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

# స్థలవివాదాన్ని త్వరలోనే పరిష్కరిస్తాం - కోమటిరెడ్డి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త*

గత కొద్ది రోజులుగా అనే వివాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తున్న నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు గల ప్రభుత్వ స్థలంలో అనేక సంవత్సరాలుగా ఉన్న దసరా గుడి స్థల వివాదాన్ని త్వరలోనే పరిష్కరించి ఆర్టీసి మంత్రితో కూడా మాట్లాడి మరో మారు ఆ స్థలంపై ఎటువంటి వివాదాలు కూడా రాకుండా చూస్తానని హామీ ఇచ్చారు రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మంత్రితో స్థానిక నాయకులు సమావేశమై ప్రస్తుతం స్థలం విషయంలో జరుగుతున్న గొడవలను వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కరిస్తానని, అంతవరకూ ఎవరూ సహనం కోల్పోకుండా ఉండాలని అన్నారు. ఇదే తడవుగా గ్రామంలోని అంగడి స్థలం విషయంలోనూ అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, లింగాల రాములు, సట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి, లింగాల యాదయ్య, సత్యనారాయణ, ఐతరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బాలత్రిపుర సుందరీ దేవి అలంకరణలో రేణుక ఎల్లమ్మ తల్లి

*చిట్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో గురువారం దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంబ మయ్యాయి. ఉత్సవాలలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు భీష్మాచారి గురుస్వామి అమ్మవారి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి సతీమణి వినోదమ్మ, నర్రా నరేందర్‌రెడ్డి, సరిత, గుత్తా లక్ష్మినర్సిహ్మారెడ్డి, గుత్తా లింగారెడ్డి, పిచ్చమ్మ, తదితరులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

# పంచాయతీరాజ్ కమిషనర్ సందర్శన

*కట్టంగూర్, అక్టోబర్ 3,ప్రభాతవార్త*



రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ అనితారామచంద్రన్ గురువారం మండలంలోని రామచంద్రాపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను గురించి వివరాలను తెలుసుకున్నారు. పలువురు ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి వారికి అందుతున్న వసతులు తదితర అంశాలను గురించి అడిగారు. ఈసందర్భంగా ఆమె వెంట జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ జె. సుకన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, ఎంపిఓ చింతమల్ల చలపతి పాల్గొనగా, కట్టంగూర్ నూతన ఎస్ఐ ఎం. రవీందర్ ఆధ్వర్యంలో బందోబస్తు పర్యవేక్షించారు.

# దైదకు ఆహ్వానపత్రిక అందజేత

*కట్టంగూర్,అక్టోబర్ 3,ప్రభాతవార్త*



కట్టంగూర్ మండలకేంద్రంలో ఈనెల 4వ తేదీ నుంచి జరిగే శ్రీకంఠ మహేశ్వరస్వామి ఉత్సవాలకు హాజరుకావాల్సిందిగా కోరుతూ ఆహ్వాని కమిటీ ఆధ్వర్యంలో గురువారం టిపిసిసి నాయకులు దైద రవీందర్‌కు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, ఉత్సవ కమిటీ చైర్మన్ నిమ్మల సత్యనారాయణ, కమిటీ సభ్యులు అంతటి శ్రీను, నర్సింగు దుర్గయ్య, పోగుల నర్సింహ, యర్కల సైదులుగౌడ్, పొడిచేటి సురేందర్‌గౌడ్, మద్దెల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్ ఏర్పాటుకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త*

మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఐకెపి వారితో రెండవ మార్కెట్‌ను ఏర్పాటు చేయించిన నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఎమ్మెల్యే ఆదేశాలను అమలు చేయడానికి సహకరించిన అధికారులు మండల తహశిల్దార్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్‌లను గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.




# వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక సాగర్ రోడ్డులో గల వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కామిశెట్టి పాండరయ్య, నీలా లక్ష్మయ్య, చందా ధనుంజయ , బూర్గు కుమార్, రాచమల్ల నర్సింహ్మా, పట్టణాధ్యక్షుడు సముద్రాల దానయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి నూతన ఎంపీడీవోగా బాలరాజురెడ్డి

*కొండమల్లేపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల నూతన ఎంపీడీవోగా బాలరాజు రెడ్డి నియామకమయ్యారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన రాంరెడ్డిని ఎంపీడీవో కార్యాలయంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఏపీవో సీవీఎన్ రావు, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కొండమల్లేపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహల్య యూత్ అద్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 3:*

హాలియా మున్సిపాలిటీ అంగడిబజార్‌లో అహల్య యూత్ అధ్వర్యంలో దేవినవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవిగా భక్తులకు ధర్శనమిచ్చారు. ఈసందర్భంగా అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండపాన్ని విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించారు. కార్యక్రమంలో జిల్లబోయిన విజయ్‌కుమార్, వాసికర్ల వినయ్‌రెడ్డి, గుర్రం అమరేందర్‌రెడ్డి, కాంసాని వెంకట్‌రెడ్డి, శంకర్, రాహుల్, బొమ్మపాల కోటి, మధు, సాయి, చింటూ, కోటి, పప్పు, ప్రశాంత్, సరస్వతి, కోటేశ్వరీ, అనూష, విజయపాల్గొన్నారు.



## ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

*బీబీనగర్, అక్టోబర్ 3 ప్రభాతవార్త*



ఎంగిలిపూల బతుకమ్మ మొదలుకుని వరుసగా 9 రోజులు తెలంగాణ మహిళలు బతుకమ్మ ఆడుతూ సద్దుల బతుకమ్మతో ముగింపు పలికే ఈ పండుగల విశిష్టతలు తెలుపుటలో భాగంగా గురువారం అటుకుల బతుకమ్మ సందర్భంగా బీబీనగర్ పట్టణంలో బీబీనగర్ మాజీ సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా వారి స్వగృహంలో బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మను పేరు చ్తున్న సావిత్రి(తీన్మార్ వార్తల ఫేం, బిగ్‌బాస్-3 కాంటెస్టెడ్) బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

## ప్రారంభమయిన నవరాత్రి ఉత్సవాలు

**వివిధ రీతులలో భక్తిని చాటుకుంటున్న ఉపాసకులు**



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మండలమంతటా గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉత్సవాలను నిర్వహించేందుకు వివిధ గ్రామాలలో ప్రత్యేక అలంకారాలతో మంట పాలను ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. నవరాత్రులు భవాని మాల, కంకణధారణలు చేసి భక్తులు తమ తమ శక్తి కొలది ఎంతో నిష్ఠ భక్తితో అమ్మవారిని ఉపాసిస్తారు.ఉత్సవాలలో భాగంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గా అమ్మవారి విగ్రహ పూజా కార్యక్రమాలకు గ్రామానికి చెందిన సూర రాములు లడ్డూను తన వంతుగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఎంతో మంది భక్తులు ధన రూపేణా వస్తు రూపేణా అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించాలని నిర్వాహకులు కోరారు.కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రోజు అభాగ్యుల ఆకలి తీరుస్తున్న "మనం"

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త*



పట్టెడన్నం పెడితే చాలు పదికాలాలు చల్లగా ఉండాలని ఆశీర్వదిస్తారు ఆకలిగొన్న పేదవారు.అటువంటి ఎంతో మందికి "మన ం " స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలను అందించి సంస్థను ప్రోత్సహించడంతో పాటు పదిమందికి అన్న పెడుతున్నామనే తృప్తి పొందుతున్నారు దాతలు.గురువారం "మన ం"సంస్థ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి ఆర్‌టిసి డిపో ఉద్యోగి సిరసనగండ్ల భాస్కర్-సమతల కుమార్తె కారుణ్య పుట్టిన రోజు సందర్భంగా 100 మంది నిరుపేదలు, నిస్సహాయులు, బాటసారులకు అన్నదానం చేశారు.ఇదే విధంగా ప్రతి ఒక్కరూ తమ ప్రయత్నానికి ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని, ఇంతటి మహత్కార్యంలో పాలుపంచుకుంటున్న దాతలందరికీ నిరుపేదల దీవెనలు అందుతాయని అన్నారు నిర్వాహకులు ద్దెడ నాగరాజు.కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య,దాతలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీబాల త్రిపురసుందరీ దేవిగా భక్తులకు ఆదర్శనమిచ్చిన అమ్మవారు

*మఠంపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరా త్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీబాల త్రిపుర సుందరీదేవిగా భక్తులకు ఆదర్శన మిచ్చారు. ఉదయం ఆలయంలో సుప్రభాతసేవ, శ్రీలలితా సహస్ర నామ పారా యణం, గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహారాధన, కలశ స్థాపన, అఖండ జ్యోతి, అమ్మవారికి శోడోపచార పూజ, పంచామృతాలతో అభిషేకం, కుంకుమ పూజ, నీరాజన మంత్రపుష్పాలు, తది తర కార్యక్రమాలతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారం బించారు. అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పూజా కార్య క్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం లలితా సహస్రనామ పూఆరాయణములు, కుంకుమ పూజలు, నీరాజన మ ంత్ర పుష్పాలు, తీర్థ ప్రసాద వినియోగాలుతదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మండలకేంద్రానికి చెందిన మన్నెం కరుణాకర్‌రెడ్డి కనకదుర్గ ఆలయానికి రూ.50 వేలు విలువ చేసే తీర్థపు గిన్నెను బహుకరించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చదువుకున్న యువత రాజకీయాల్లో రావాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త*



చదువుకున్న యువత రాజకీయాల్లోకి వస్తేనే దేశంలో ఉన్నటువంటి పేదల బ్రతుకులు మారుతాయని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు కొండూరు శంకర్ అన్నారు.ఇటీవలి బహుజన సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన మేడి వాసుదేవ్, యల్లారెడ్డిగూడెం గ్రామ అధ్యక్షునిగా నియమితుడైన సిరిపంగి దిలీప్ కుమార్‌లు ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు.యువత దేశ తలరాతలను మార్చే శక్తి కలిగి ఉంటారని, విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో యువత ముందుండాలని వారికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలను అందిస్తానని ఆయన అన్నారు.బిఎస్పీ నాయకులైనా విద్యావంతులు ముందుకు రావడంతో పార్టీలకతీతంగా కలిసి సన్మానించడం ఆయన మరియు ఇతర పార్టీ నాయకులు సహృదయత్వానికి, ప్రజల సంక్షేమానికి వారి తపనకు ప్రతీక అని నూతనంగా ఎన్నికైన నాయకులు అన్నారు.కార్యక్రమంలో మేడి అశోక్, బిఆర్ఎస్ నాయకులు, మేడి రమేష్, మాదగోని సైదులు, దండు శంకర్, బోయపల్లి సాయికుమార్, మేడి బాలస్వామి, గద్దపాటి వెంకన్న, దండు శేఖర్, వడ్డేపల్లి రవి, వడ్డేపల్లి శ్రీను, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొల్లూరి గోపాలకృష్ణ, బిఎస్పీ నాయకులు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బాలాత్రిపుర సుందరీ దేవి ఆరాధన

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త*

అమ్మవారి నవరూపాలను ఆరాధించే శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.పట్టణ కేంద్రంలోని వాసవీ భవన్‌లో నార్కట్‌పల్లి గ్రామ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు.ఉదయం అమ్మవారి విగ్రహ దాత గంపనాగభూషణం కవిత దంపతులు తొలి పూజా కార్య క్రమంలో పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని అర్చకుల వేద మంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షుడు పాలువాయి భాస్కర్‌రావు,మండల నాయకులు బిల్లకంటి శ్రీకాంత్, నల్లగొండ నాగరాజు, అలంపల్లి కిషన్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, నల్లగొండ శ్రీనివాస్, ఇడుకుళ్ళ సంపత్, బండారు హరికృష్ణ, రంగ దేశాయి, పాలువాయి ప్రసాద్, బొశెట్టి ప్రవీణ్, మహిళలు బొశెట్టి పద్మ, బండారు రాధిక, బొశెట్టి మాధురి, నల్లగొండ గీత, బిల్లకంటి గీత, బండారు సంధ్య, పాలువాయి ధనలక్ష్మి, గంప నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ విస్తృత దాడులు, ఇద్దరి అరెస్ట్

**- 360 కిలోల బెల్లం, 20 కిలోల పటిక స్వాధీనం**

**- 2 వాహనాలు సీజ్**



**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటుసారా తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యం లో విస్తృత దాడులు నిర్వహిస్తున్నామని ఎక్సైజ్ సిఐ జిన్న నాగార్జున రెడ్డి గురువారం తెలిపారు. దాడుల్లో భాగంగా చింతలపాలెం మండలం కొత్తతండాకు చెందిన గుగులోతు తులసీరాం తన ఆటోపై 220 కిలోల బెల్లం, 10 కిలోల పటిక తరలిస్తుండగా దొండపాడు వద్ద పట్టుకొని అరెస్ట్ చేశామన్నారు. అలాగే అదే మండలం ఎర్రకుంటతండాకు చెందిన ధరావత్ చంటి తన ద్విచక్ర వాహనంపై 80 కిలోల బెల్లం, 20 కిలోల పటిక తరలిస్తుండగా దొండపాడు వద్ద కాపుకాసి పట్టుకొని కేసు నమోదుచేశామన్నారు. దాడుల్లో దొరికిన ఆటో, బైక్‌ను సీజ్‌చేసి 360 కిలోల బెల్లం, 20 కిలోల పటిక స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. దాడులల్లో ఎస్ఐ దివ్య, సిబ్బంది రుక్మారెడ్డి,ధనుంజయ్, జయరాజ్, నవీన్, నాగమణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సాగర్ సిమెంట్ సహకారంతో వాటర్ ప్లాంట్

*మఠంపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త*



స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమ వారి సహకారంతో మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో రూ.2 లక్షల విలువ చేసే మంచినీటి శుద్ధి ప్లాంట్‌ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధి తూడి వెంకటరెడ్డి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధుల ద్వారా వాటర్ ప్లాంట్‌ను గుండ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని ప్లాంట్ ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల కోరిక మేరకు ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. పరిశ్రమ యాజమాన్యం నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పరిశ్రమపరిధిలోని గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారంఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి తదితరులున్నారు.

## చెర్వుగట్టులో ఘనంగా అమ్మవారి పూజలు



**నార్కట్‌పల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త** ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం గట్టు క్రింద గల పార్వతీదేవి ఆలయంలో ప్రతి సంవత్సరంలాగే శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యాయి. గురువారం నవరాత్రుల్లో తొలి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవి అలంకారంలో పార్వతీదేవి భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని ప్రతి రోజు వివిధ అవతారాలలో అమ్మవారిని అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేస్తారు అర్చకులు.నవరాత్రి రోజులలో అమ్మవారిని దర్శించుకోడానికి అనేక ప్రాంతాలనుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తూ ఉంటారు.కార్యక్రమంలో ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, అర్చక బృందం, గ్రామస్థులు, భక్తులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దసరా నవరాత్రి ఉత్సవాలు

చిట్యాల, అక్టోబర్ 03, ప్రభాతవార్త:



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ముఖ్యమంత్రి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవ్ శర్మ ఆచార్యత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, కూరెల్ల లింగస్వామి, జడల ఆదిమల్లయ్య యాదవ్, జడల చిన్న మల్లయ్య యాదవ్, కౌన్సిలర్‌లు పందిరి గీత, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, రుద్రవరం యాదయ్య, బొర్రా రెడ్డి, బురుగు దశరథ, ఏర్పుల పరమేష్, సిలివేరు శేఖర్, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జిట్టా చంద్రకాంత్, ఆలయ ధర్మకర్తలు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వనమా నిఖిల్ కుమార్, వరకంతం నరసింహారెడ్డి, రుద్రవరం లింగస్వామి, జిట్టా సాయిలు, దేవాలయం అధికారి అంబటి నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



చిట్యాల, అక్టోబర్ 3, ప్రభాతవార్త: దేవీ నవరాత్రిలో భాగంగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఉదయం నుండే దేవాలయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.

## ధరలను అదపు చేయడంలో విఫలం చెందిన బిజెపి ప్రభుత్వం

కేతేపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో సిపిఐ ఎం పార్టీ శాఖ మహాసభలు గురువారం జరిగినవి. ఈ మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరైనటువంటి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందింది. దీనివల్ల ప్రజలు నిత్యావసర వస్తువుల కొనుగోలు చేయటానికి విపరీతమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజు రోజుకి వంట నూనెలు పప్పుధాన్యాలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. అందుకే అధిక ధరలను అదుపు చేయలేని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేటందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జచినవెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు, మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, మండల నాయకులు కుకుట్ల శోభన్ బాబు, లింగంపల్లి వెంకన్న, ధనరాజు, చింతమల్ల భిక్షం పిచ్చియ కోటేష్, మర్రి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫస్ట్ ర్యాంకర్‌ను సన్మానించిన రవి గౌడ్

**ములుగు, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** గౌడ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. ములుగు మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన మోటపోతుల అరుణ్ కుమార్ గౌడ్ డీఎస్సీలో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందున గురువారం అతడిని గుండెబోయిన రవి గౌడ్ జిల్లా సంఘం కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ హాల్‌లో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ ధర్నా

కేతేపల్లి, అక్టోబర్ 03,ప్రభాతవార్త:



నకిరేకల్ నియోజకవర్గంలో కేతేపల్లి మండలంలో నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీపై ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు అమలు గాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. 6 హామీలు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే అమలు చేస్తానని మాట ఇచ్చి మోసం చేశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే డిసెంబర్ 9వ తేదిన రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేశారు. ఇప్పటి వరకు 50శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదు కొత్తగా రైతులకు కొంతమందికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని రైతులని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఎన్నికలకు ముందు రైతుబంధుకు బదులుగా రైతు భరోసా పదివేల నుండి ప్రతి ఎకరానికి రూ.15వేలు ఇస్తానని రైతులకు మాయమాటలు చెప్పి ఇప్పటి వరకు ఎటువంటి రైతు భరోసా ఇవ్వలేదు. రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా దసరా పండుగ లోపు ఎటువంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రుణమాఫీ మరియు రైతుభరోసా వారి అకౌంట్‌లో డబ్బులు జమ చేయాలన్నారు.

## బతుకమ్మను పేర్చారు... సందడిగా ఆడిపాడారు

చిట్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ సందడి ప్రారంభమైంది. తొమ్మిది రోజుల పాటు సాగే పండుగ మొదటి రోజైన ఎంగిలి పూల బతుకమ్మను పురస్కరించుకొని బుధవారం రాత్రి చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని వడ్డెర కులస్తులు తమ వీధిలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ రకాల పువ్వులతో మహిళలు బతుకమ్మను అందంగా పేర్చి అలంకరించారు. మహిళలు, యువతులు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను తీసుకొచ్చి కూడలిలో పెట్టి గౌరమ్మను కొలుస్తూ బతుకమ్మల చుట్టూ లయబద్ధంగా తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడుతూ, పాడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కాలనీవాసులు రూపని లింగయ్య, వెంకన్న, రాజు, శ్రీను, వెంకటకిషోర్, వెంకన్న, శివ, భిక్షపతి, గణేష్, అభిలాష్, వినయ్ కుమార్, సుబ్రమణ్యం,ఎల్లయ్య,రాములుతోపాటుమహిళలు,యువతులు పాల్గొన్నారు.

## నిమ్స్ యూనివర్సిటీలో ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలు

**చిట్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లోని నిమ్స్ యూనివర్సిటీకి చెందిన తెలంగాణ యువతులు బుధవారం రాత్రి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైనా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో యువతులు తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి అలంకరించారు. నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను ఒక్కచోట పెట్టి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, జానపద డిజె పాటలతో లయబద్ధంగా ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాల విష్ణువర్ధన్, బండి అశ్విన్, తునికి వర్ధిని, అజార్, సంజీవ్, సుమంత్, సాన్వి, సాయికృష్ణ, పాల్గొన్నారు.






## కమ్యూనిస్టులు బలపడితేనే న్యాయం

సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్



**చిట్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** రైతులు, కార్మికులు, కష్టజీవుల సమస్యలను పరిష్కారం కావాలంటే దేశంలో కమ్యూనిస్టులు మరింత బలపడితేనే సమన్యాయం జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం ఎలికట్టె, ఉరుమడ్ల గ్రామాలలో గురువారం నిర్వహించిన ఆపార్టీ గ్రామశాఖ సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. కమ్యూనిస్టులు లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో పనిచేస్తారని తెలిపారు. మండలంలోని ఎలికట్టె నుండి మునుగోడు వరకు సుమారు 10కి.మీ బిటి రోడ్డు నిర్మించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించారని కోరారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఎలికట్టె గ్రామశాఖ కార్యదర్శిగా గోపగోని వెంకన్న, సహాయ కార్యదర్శిగా పెర్క శంకరయ్య, ఉరుమడ్ల గ్రామశాఖ కార్యదర్శిగా బెలిజ మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు ఐతరాజు నర్సింహ, ఉయ్యాల సత్తయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు బెలిజ మల్లయ్య, గోపగోని వెంకన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్య మృతికి సిపిఎం నాయకులు నివాళి



**చిట్యాల రూరల్, అక్టోబర్ 03, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని తాళ్ళవెల్లంల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు దొడ్డియాదయ్య మృతి చెందగా గురువారం ఆపార్టీ జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి యాదయ్య మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సాను భూతి సంతాపాన్ని తెలిపారు. కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేశారని, ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం సీనియర్‌నాయకుడు పామనగుళ్ళ అచ్చాలు, మండల నాయకులు ఐతరాఉ నర్సింహ, నకిరేకంటి రాములు, నాయకులు కట్ట వెంకటేశం, శాఖ కార్యదర్శి పామనగుళ్ళ దశరథ, ఏర్పుల లక్ష్మయ్య, పర్వతాలు, దొడ్డి రామలింగం, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

## వైభవంగా మొదలైన దేవీ శరన్నవరాత్రి వేడుకలు

**మంగపేట అక్టోబర్3, ప్రభాతవార్త** మంగపేట మండలంలో దేవీ శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా గురువారం ప్రారంభ మయ్యాయి. ఉదయం ఆలయాల ఆవరణలో, ప్రత్యేకగా ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గాదేవి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయంలో, మంగపేట శివాలయంలో బాల త్రిపురా సుందరి, కమలాపురం బంగారు మైసమ్మ ఆలయంలో లక్ష్మీదేవి రూపంలో అమ్మవారిని అలంకరించారు.

# రూ.2 కోట్ల 13 లక్షలు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

*మేళ్లచెరువు అక్టోబర్ 3 ప్రభాతవార్త*

మండలంలోని 14 గ్రామ పంచాయితీల పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరం జరిగిన రూ.2 కోట్ల 13 లక్షలు ఉపాధి హామీ పనులపై గురువారం ఇద్దరు ఎస్ ఆర్‌పిలతో, 14 డిఆర్‌పి బృందాలతో (సోషల్ ఆడిట్) ఉపాధి హామీ పరిశీలన కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మేళ్లచెరువులో రూ.27లక్షల 71వేలు,రేవూరులో రూ. 30లక్షల 72 వేలు, కందిబండలో రూ.25లక్షల 88 వేలు, హేమ్లతండాలో రూ.24 లక్షల 30వేలు, వేపలమాదారంలో రూ.22 లక్షల 19 వే లు, యతిరాజపురంతండాలో రూ.17లక్షల 62 వేలు, రామాపురంలో రూ.15 లక్షల 87 వేలు, వెంకటరామాపురంలో రూ.9లక్షల 13 వేలు, నల్లబండగూడెంలో రూ.8 లక్షల 93 వేలు, కప ్పలకుంటతండాలో రూ.10 లక్షల 40 వేలు, మంగలికుంటతండాలో రూ.8లక్షల 72 వేలు, రామాంజనేయతండాలో రూ.4 లక్షల 81 వేలు, ఎర్రగట్టుతండాలో రూ.4లక్షల 50 వేలు ఉపాధి హామీ పనులు జరిగాయి. ఈ పనులన్నీ 14 బృందాలు తనిఖీ చేస్తున్నారు.



ఈనెల 5న మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో మండల స్థాయి ఉపాధి హామీ ఓపెన్ ఫోరం ప్రజావేదిక నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో ఎస్ఆర్‌పి మొగులోజు సాంబశివచారి, డీఆర్‌పిలు రాజు, సత్యనారాయణ, శ్రీనివాసులు, రాఘవేందర్, జైహింద్, యాకయ ్య, ముఖేష్, శ్రీనివాస్, ఆంజనేయులు, యాకల క్ష్మి, తేజ శ్రీ, మా ధురి, లక్ష్మి, కవితతోపాటు గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షంతో నేలకొరిగిన వరిచేలు

*తుంగతుర్తి 03 ప్రభాతవార్త*

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతులను అతలాకుతలం చేస్తుంది. వరి నాట్లకు ముందు తీవ్ర వర్షాభావ పరిస్థితులు కాళేశ్వరం జలాలు రాక అరకొర నాట్లు వేసిన రైతాంగం అనంతరం భారీ వర్షాలతో ఊరట లభించింది. వరినాట్లు వెనకకు వేసిన చెరువులు నిండడంతో ఆయకట్టు సాగులోకి వచ్చింది. నాటి నుండి అడపాదడపా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఒకపక్క మండే ఎండలు మరోపక్క భారీ వర్షాలతో వ్యవసాయం సాగుతుంది. తీరా వరిచేలు పొట్ట దశలో కొన్ని కంకి దశలో కొన్ని కోత దశలో ఉన్న తరుణంలో బుధవారం నాడు కురిసిన భారీ వర్షం రైతాంగాన్ని అతలాకుతలం చేసింది. ఈ వర్షంతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురు గాలితో కూడిన వర్షం వల్ల కొన్ని వరిచేలు పూర్తిగా అడ్డం పడిపోయి రైతాంగానికి నష్టం కలిగించింది. వరిచేలు కంకులు పాలుచ పోసుకునే దశలో అడ్డం పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా నెల రోజులు వరిచేలు ఉండాల్సి అకాల వర్షానికి అడ్డం పడిపోవడంతో రైతాంగానికి తీవ్ర ఆవేదన కలిగించింది. ఆరుగాలం కష్టించి పండించిన పంట ఇంటికి చేరే దశలో నేల



వాడడం రైతులకు కన్నీళ్లు తెప్పించింది. ఒకపక్క ఎండలు మరోపక్క వర్షాలతో ఇదేమి కాలమో తెలియని పరిస్థితుల్లో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకముందు వర్షాలు ఇలాగే ఉంటే వరి పంట మార్కెట్‌కు చేరడం కష్టమేనని రైతులు అంటున్నారు. ఏదేమైనా ఈ ఏడాది వర్షాకాలం వరి పత్తి పంట అతివృష్టి వలన తీవ్ర నష్టం కలిగించిందని చెప్పవచ్చు.

# డిజిటల్ సర్వేకు ప్రజలు సహకరించాలి

## సబ్ కలెక్టర్ నారాయణఅమిత్

*మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డిజిటల్ సర్వేకు ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారా యణ అమిత్‌అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ సర్వేను అయన సందర్శించిమాట్లాడారు. సర్వేలో భాగంగా కుటుంబంలో కొత్తగా పెళ్లి అయిన వారు, మృతి చెందిన వారి పేర్లను కుటుంబ సభ్యుల అనుమతితో తొలగిస్తున్నట్లుపేర్కొన్నారు. అదే విధంగా పెళ్లియిన కోడలు వారి పిల్లల కార్డులో యాడ్ చేస్తున్నామన్నారు. కుటుంబ సభ్యుల అదార్ నెంబర్, పుట్టినతేది, ఫోన్ నెంబర్లను విచారణ అధికారులకు అందజేయాలని కోరారు. అధికారులు ఐదు రోజుల లోపు గ్రామస్తుల వివరాలు పూర్తిగా నమోదుచేయాలని కోరారు. అనంతరం మిర్యాలగూడ మండలం రుద్ర ారంలో డిజిటల్ కార్డు పైలెట్ సర్వేను ఎంపిడిఓ శేషగిరిశర్మ ప్రాం౦భించారు.ఈ కార్యక్రమంలోఎంపిఓ మాతంగి రమేష్, పంచాయతీ కార్యదర్శులు బంటు సైదులు,సర్వే టీమ్ సభ్యులు జమీల్‌పాషా, వేణుగోపాల్, షహబాద్, తిరుమలేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ వలలో పడి మోసపోవద్దు

## ఎస్ఐ ఐలయ్య

*నాగారం 03 ప్రభాతవార్త*

టెక్నాలజీ వలలో పడి మోసపోవద్దని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగంను చేసుకోవాలని సైబర్ మోసగాళ్ల వల్ల మోసాలకు గురి కావద్దని బ్యాంక్ ఖాతా ఏటిఎం కార్డు వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దు మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని కోరారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగంతో వాహనాలు నడపవద్దని అన్నారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే 100 కాల్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటిఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని అన్నారు. గంజాయి మత్తు మందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. డ్రైవింగ్



లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దని ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించొద్దని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం సమాజంలో జరిగే మోసాలపై చక్కటి సాంస్కృతిక పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, హోంగార్డు లింగయ్య, వీరునాయక్, కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, చారి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ

## -ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

*గుండాల ప్రభాతవార్త:*



తెలంగాణ అస్తిత్వానికి సంస్కృతికి సాంప్రదాయానికి జీవనానికి ప్రతీక.. బతుకమ్మ పండుగ బుధవారంతో మొదలైన బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో భాగంగా కుటుంబ సభ్యులు తంగేడు గునుగు ముత్యాల పూలు ఇతర అందుబాటులోని పూలను సేకరించి బతుకమ్మను అందంగా పేర్చి ప్రధాన దేవాలయాల ముందు సామూహికంగా బతుకమ్మలను ఏర్పాటు చేసి మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఎంగిలి బతుకమ్మను జరుపుకున్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద



బతుకమ్మ ఉత్సవాలను ఆయా శాఖల అధికారులు ఈజీఎస్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది కార్యాలయ ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఎంపీడీవో ఏ.దేవిక పసుపు కుంకుమలతో గౌరమ్మ తల్లికి పూజలు నిర్వహించి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు. తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగ రెండవరోజులో భాగంగా తహసిల్దార్ జల కుమారి, డిప్యూటీ తహసిల్దార్ నీలిమ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు యాకూబ్ పాషా బేగం, షమీంబి ఈజీఎస్ సిబ్బందితో పాటు గుండాల ఎస్సీ కాలనీకి చెందిన కోలాట బృందం ఆడి పాడి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కనువిందు చేశారు.

# మండపాలలో కొలువైన అమ్మవారు

## -బాల త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనం

*ప్రభాతవార్త బొమ్మలరామారం:*



దేవి శరన్నవరాత్రులో భాగంగా గురువారం మండల కేంద్రంలో గత 22 సంవత్సరాలుగా అవ ్మవారి ప్రతిష్ట కార్యక్రమాన్ని కట్టా శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వ హి స్తారు. అందులో భాగంగా అవ ్మవారు బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతి సంవత్సరం దుర్గాష్టమి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రతిరోజు మహా అన ్నదాన కార్యక్రమం నిర ్వహి స్తారు. ఈ కార్యక్రమంలో శివా యువజన సంఘం అధ్యక్షుడు గు ండోజు కృష్ణ చారి, రాంపల్లి దా మోదర్ గౌడ్, జూపల్లి మహేష్, సాదుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకులు ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలి

...ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి



సైదులు, శ్రీనుకుమార్, నల్లగొండ టీం ట్రైనర్స్ కాసాని సత్తయ్య, సైదులు, శంకరయనయ, గీతపనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శంకరయ్య, ఎక్సైజ్ అధికారి ప్రభాకర్,గీత కార్మికులు ,తదితరులు పాల్గొన్నారు.

**చండూరు రూరల్,3అక్టోబర్,ప్రభాతవార్త:** సేఫ్టీ మోకులు ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని చండూరు ఎక్సైజ్ ఎస్ఐ స్వాతి,తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో సేఫ్టీమోకులపై గీతకార్మికులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేఫ్టీమోకులు వినియోగించడంవల్ల ప్రతి గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదంనుండి రక్షణ పొందవచ్చని తెలిపారు.గీత కార్మిక వృత్తి చాలా ప్రమాదకరమైందని గీత కార్మికుడికి కాటమయ్య రక్షణకవచం చాలా అవసరమని, ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని వారు తెలిపారు. సేఫ్టీ మోకులు లేకపోవడం వల్ల గీత కార్మికులు ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకోసం సేఫ్టీ మోకులపై తీసుకున్న నిర్ణయాన్ని గీత కార్మికులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ అధికారులు

# బహుజనవీరుడు సర్ధార్ సర్వాయిపాపన్నగౌడ్



విగ్రహావిష్కరణలో సోమగాని శంకర్‌గౌడ్



**కట్టంగూర్,అక్టోబర్ 3,ప్రభాతవార్త** బహుజన వీరుడు సర్వాయి సర్ధార్ పాపన్నగౌడ్ అని రాఘవేంద్ర కళాశాలల చైర్మన్, విశ్రాంత ప్రిన్సిపాల్ సోమగాని శంకర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం కట్టంగూర్ మండలకేంద్రంలో గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి సర్ధార్ పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సర్వాయి సర్ధార్ పాపన్న పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తమ హక్కుల కోసం ప్రశ్నించేతత్వాన్ని అలవర్చు కోవాలన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్,హైకోర్టు న్యాయవాది పోగుల జగన్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సర్ధార్ పాపన్నగౌడ్ చరిత్రను తెలుసు కోవాలని, నేడు విదేశాల్లో కూడా పాపన్నగౌడ్ చరిత్ర ఉందని, బహు జనులంతా ఐక్యంగా ఉన్నపుడే ఏదైనా సాధించవచ్చునన్నారు. పాపన్నగౌడ్ కొందరివాడు కాదని అందరివాడు అన్నారు. మేడ్చల్ జిల్లా ఆడిట్ అధికారి కానుగు వెంకటేశంగౌడ్, అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు అధికారి యర్కల శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కొరకు తమవంతు సహాయం చేస్తానని, పేద విద్యార్థుల విద్యకొరకు, కమ్యూనిటీహాల్ భవనానికి సహాయం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని, అందుకు తమ తోడ్పాటును తప్పకుండా అందిస్తామన్నారు. తెలంగాణ ఆర్టీసి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఐతగోని రాములుగౌడ్ మాట్లాడుతూ ఐక్యంగా ఉన్నప్పుడే తమ సమస్యలు పరిష్కారమావుతాయని,పాపన్నగౌడ్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా విగ్రహ ఏర్పాటుకు చొరవ చూపిన విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య సేవలను పలువురు కొని యాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, కంఠ మహేశ్వరస్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ నిమ్మల సత్యనారాయణగౌడ్,అంతటి శ్రీను,గాదగోని వెంకన్నగౌడ్,చిత్తలూరి జానకిరాములు, చెనగోని శ్రీనివాస్‌గౌడ్, పోగుల నగేష్‌గౌడ్, ఐతగోని లక్ష్మీనారాయణ గౌడ్, యర్కల లక్ష్మీనారాయణగౌడ్,ఉపాధ్యాయులు యర్కల రవికుమార్‌గౌడ్,పొడిచేటి శంకర్‌గౌడ్,మాజీ వార్డు సభ్యులు ఐతగోని సైదులు,అంతటి నగేష్,పొడిచేటి సైదులు,పొడిచేటి శ్రీకాంత్,నాయకులు దోరెపల్లి యాదగిరి,ఐతగోని సైదులు,మద్దెల గణేష్,మాదగోని సురేందర్, అంతటి సతీష్, యర్కల మల్లేష్‌గౌడ్, యర్కల నాగరాజు, నర్సింగ్ లింగయ్య,నర్సింగ్ శ్రీను,నర్సింగ్ శేఖర్, కానుగు సైదులు,కానుగు శ్రీను, పోగుల సోములు,ఐతగోని నవీన్,మాదగోని అక్షయ్,పోగుల నరేష్, అంతటి నరేష్,సమ్మెట వెంకన్న, ఐతగోని రాంమూర్తి,ఐతగోని రామకృష్ణ,కొంపెల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటింటి సర్వేను నిర్వహించాలి


: కలెక్టర్ హనుమంతు జెండగే

**బీబీనగర్, అక్టోబర్ 3 పభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే సంబంధిత అధికారులను ఆదే శించారు. గురువారం బీబీనగర్ మండలం మహదేవపురంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనికీ చేశారు. ఫ్యామిలీ డేటా బేస్ ఆదారంగా అదికారులు నిర్వహిస్తున్న సర్వే తీరును కలెక్టర్ పరిశీలించి పలు సూచలను చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి, నమోదు కాని పేర్ల నమోదు చేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా సేకరించాలన్నారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా డిజిటల్ సర్వే నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ అమరేందర్, ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ శ్రీధర్, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.



## మునుగోడు వార్త



# డిజిటల్ కుటుంబ సభ్యుల కార్డు సర్వే ప్రారంభం

**చండూరు,3అక్టోబర్,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలోని 3వ వార్డులో డిజిటల్ కుటుంబ సభ్యుల సర్వేను గురువారం ఆర్డీవో సుబ్రమణ్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మొత్తం ఆధార్ కార్డులు తీసుకొని తమతమ ఇంటివద్ద ఉండి డిజిటల్ సర్వేకు వచ్చినవారికి సహకరించి పూర్తి వివరాలు ఇచ్చి కుటుంబ సభ్యుల డిజిటల్ ఫోటో తీయించుకోవాలన్నారు.ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని అధికారులకు సూచించారు. ఈ సర్వేలు మునుగోడు నియోజకవర్గంలో చండూరు మున్సిపల్ పరిధిలో పూర్తి చేయాలని ,పైలెట్ ప్రాజెక్టుగా చండూరు మున్సి పాలిటీలో గల 3వవార్డు ఎన్నికైందని అన్నారు.ఈ సర్వేకు మూడు భాగాలుగా ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కమీషనర్ మున్నార్ అలీ, గట్టుప్పల్ తహసీల్దార్ రాములు, ఇంచార్జ్ ఎంపిడివో మాధవరెడ్డి,వార్డు కౌన్సిలర్ , వైస్ చైర్మన్ దోటి సుజాత వెన్న యాదవ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డా.కోడి శ్రీనివాసులు, మహిళా సంఘాల అధికారులు,వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు తొమ్మిది రకాల వంట సరుకులను అందివ్వాలి

..మాజీ ఉప సర్పంచ్



**చండూరు రూరల్,3అక్టోబర్,ప్రభాతవార్త:** రేషన్ కార్డు కలిగి ఉన్న పేద ప్రజలకు ప్రతి నెల రేషన్ దుకాణాలద్వారా బియ్యంతోపాటుగా చక్కెర,చింతపండు,కందిపప్పు,గోదుమలు,ఉప్పు,కారం,పసుపు,వంటనూనె ఇలా 9రకాల వంట సరుకులు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి తొమ్మిది నెలలు గడిచిపోయిందని నేటికీ బియ్యంతోనే సరిపెట్టడం సరికాదని ,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 9రకాల వంట సరుకులను అందివ్వాలని నల్లగొండ జిల్లా మాజి ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యఓఉలు కాసాల వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.కోటయ్యగూడెం గ్రామంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి కార్డుపై ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం 3కేజీల చొపున అందించే సబ్సిడీ గోదుమలను రాష్ట్రమంతటా సప్లై చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కేవలం హైద్రాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో మాత్రమే చాలాకాలంగా గోదుమలు సప్లై చేస్తుందని పేర్కొన్నారు.పట్నం పల్లె అనే తేడా లేకుండా కార్డు కలిగిన పేదవారికి తొమ్మిదిరకాల వంట సరుకులను ప్రభుత్వం అందివ్వాలన్నారు.

# శరన్నవరాత్రుల మహోత్సవం ప్రారంభం,బాలత్రిపురసుందరీదేవిగా

మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించే దేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా పట్టణంలోని కనుకదుర్గమ్మ అలయంలో గురువారం అమ్మవారు బాల త్రిపుర సుందరీదేవిగా భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిపొంగలి, నిమ్మకాయ, పులిహోరగలతో నైవేద్యం సమర్పించారు. భక్తులు సంప్రదాయబద్ధంగా అమ్మవారి జెండా అవిష్కరించి కార్య క్రమాలనుప్రారంభించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా గ్రామంలో అలయ కమిటి వాళ్ల24వ వార్షికోత్సవ సందర్భంగా బాలత్రిపురసుందరీదేవిగా ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయనిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు, ప్రముఖులు గాయం ఉపేందర్‌రెడ్డి-రజిత, కరుణాకర్‌రెడ్డి, గుంటి శ్రీను, గుంటి గోపి, సాయన్న, బంటు రామచంద్రారెడ్డి, జొన్నలగడ్డ రాజశేఖర్‌రెడ్డి, చెరుకూరి కోటేశ్వర్‌రావు(కోటి), సురేష్, దేవివరప్రసాద్, శ్రీరామ్‌రెడ్డి, మణెమ్మ,



రమేష్‌రెడ్డి, సైదులు, వెంకన్న తదితరులతోఅధిక సంఖ్యలో హాజరైన భక్తజనం సమక్షంలో అమ్మవారి జెండా అవిష్కరించి కార్యక్రమాన్ని ప్రా రంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి మాలదారణధరించిన భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

# మిర్యాలగూడ వార్త

## స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త



సమాజంలో నిరాధారణకు గురైన అభాగ్యులు, అపన్నులు, వృద్ధులు అనాధల సంక్షేమమే ధ్యేయంగా సమాజ అభివృద్ధిలో భాగంగా స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు నిర్వహిస్తానని మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. గురువారం తన తల్లి రాజమ్మ నాల్గవ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వృద్ధులకు బిక్షాటన చేస్తున్న వారికి భోజనం పార్సిల్స్ అందజేశారు. తాను స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో పాల్గొని తమకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేబుల్ సాయి, తాళ్లపల్లి నర్సయ్య, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం

### -రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్

రాజాపేట ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారని రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన మీడియాకు వివరాలు చెప్పారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్న పిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డీజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీస్ కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతును ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223, 280, 292, 324, బీఎన్ఎస్ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై వెల్లడించారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని తెలిపారు. ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాచకొండ పరిధిలోని అన్ని జోన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు, విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అందరు సహకరించాలని రాజాపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ చెప్పారు.

## బిమరి గూడెంకు కల్వర్టును నిర్మిస్తాం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ పరిధిలోని భీమరి గూడెంకు కల్వర్టును నిర్మిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం భీమరిగూడెం గ్రామస్తులు గ్రామం నుండి పీర్ల పల్లికి వెళ్లడానికి ఏకైక మార్గంలో కాలువ నీళ్లు రావడంతో అట్టి కాల్వను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు కల్వర్టు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అట్టి విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, నేడు అట్టి కాల్వను సందర్శించామని, అతి త్వరలో కల్వర్టు నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తామని, ప్రజలకు హామీ ఇచ్చినట్టు తెలిపారు. అనంతరం పీర్లపల్లి గ్రామ శివారులో ఉన్న మల్లన్న సాగర్ నుండి వచ్చే నీటి కెనాల్‌ను సందర్శించారు. సంగ్య తండా నుండి వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఉన్న తోకచెరువులోకి నీటిని పంపించేందుకు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ దేశ్య నాయక్, భీమరిగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి పిఆర్‌టియు సంఘం అండగా ఉంటుంది

### -జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జానారెడ్డి

మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం ముల్కలకాలువ యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు దుండిగల్ శ్రీనివాస్ సతీమణి నాగమణి అనారోగ్యంతో గురువారం మృతి చెందగా శ్రీనివాస్ కుటుంబాన్ని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి పరామర్శించి నాగమణి పార్థివదేహానికి పూలమాలవేసిసంతాపం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబానికి పిఆర్‌టియు సంఘం అండగా ఉంటుందన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మండల విద్యాధికారి బాలునాయక్, పిఆర్‌టియు నాయకులు గుడిపాటి కోటయ్యయాదవ్, సుదర్శన్‌రెడ్డి, చిమట మదార్‌యాదవ్, వెంకటేశ్వర్లు, షేక్ ఉస్మాన్, అశోక్, మందుల అశోక్, రాపోలు పరమేష్, వడ్డేపల్లి వెంకటేష్, నాగార్జున, సైదాచారి, కన్నెబోయిన వెంకటేశ్వర్లులున్నారు.

## నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో ఖల్లె సత్తమ్మ అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాలె సత్తమ్మ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం యాదగిరిగుట్ట మండలం తాళ్లగూడెం గ్రామంలో కసావు కిష్టయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతే తాళ్లగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కసావు రాజయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యం చెప్పారు.



## అక్రమ ఇసుక డంపుల వేలం పాటకు నోటీసులు జారీ

### -చెక్ డాం దగ్గర అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదుకు రైతుల డిమాండ్

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం గ్రామ పరిధిలో అక్రమంగా చేసిన ఇసుక డంపులను వేలంపాట వేసేం దుకు తహసిల్దార్ దామోదర్ నోటీసులు జారీ చేయ నున్నారు. గురువారం ఆర్ఐ నర్సింలు తెలిపి న వివరాల ప్రకారం ఇటీవల విచారణ చేపట్టిన వివరాల ప్రకారం అక్రమ ఇసుక డంపులు కనుగొన్నట్లు, వాటిని సీజ్ చేసి రెవిన్యూ శాఖ ఆధీనంలోకి తీసుకున్నట్లు చెప్పారు. అట్టి ఇసుక డంపులను వేలంపాట వేసేందుకు నోటీసులు సిద్ధం చేస్తున్నట్లు, సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నోటీసులను అంటించి వేలంపాట నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామస్తులు, కుర్రారం గ్రామ రైతులు కోరిన విధంగా అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లపై చర్య తీసుకునేందుకు కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలిపారు. కుర్రారం గ్రామ ట్రాక్టర్లకు ముందు ఇసుక అనుమతి ఇవ్వబోమని తెలిపారు. చెక్ డ్యామ్ సమీపంలో ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ల యజమానులపై వాల్టా చట్టం కింద కేసు నమోదు చేయాలని, ట్రాక్టర్లను సీజ్ చేయాలని ఐబీ అధికారులు అందుకు బాధ్యత వహించాలని రైతులు, ప్రజలు డిమాండ్ చేశారు.

## రెండో రోజు కొనసాగిన అటుకుల బతుకమ్మ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలంలో బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు అటుకుల బతుకమ్మ కొనసాగింది. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రధాన కూడలలో ఆలయంలో వద్ద బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆర్యవైశ్య మహిళలు సాంప్రదాయంగా రెండో రోజు బతుకమ్మను కూడా జరుపుకున్నారు. అనంతరం ఆలయం ఆవరణలోని ప్రత్యేక కొలనులో బతుకమ్మలను పాటలు పాడుకుంటూ నిమజ్జనం చేశారు. వెంట తెచ్చిన ప్రసాదాన్ని పంచుకున్నారు.


# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నూతనకల్,3అక్టోబర్,ప్రభాతవార్త:

దేవిశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులనుండి విశేష పూజలు అందుకునేందుకు గురువారం దుర్గామాతలు కొలువుదీరారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీలు దుర్గామాతను ప్రతిష్టించేందుకుగాను మండపాలను విద్యుత్ దీపాలు, పూలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారు బాల త్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. భక్తులు దుర్గామాతకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీమాత ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి కరుణశ్రీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మారగాని రమేష్, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, మహేష్, బొడ్డుపల్లి ఉదయ్, బత్తిని మనోజ్, కాముని కిరణ్, శ్రావణ్, మహేష్, చింటు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త



## ఆలయ కమిటీ చైర్మన్‌గా చురుకుంటి చంద్రారెడ్డి ఎన్నిక

నూతనకల్,3అక్టోబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి సమేత శంబులింగేశ్వర స్వామి ఆలయ కమిటీని గురువారం ఆలయ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు .చైర్మన్‌గా చురుకంటి చంద్రారెడ్డి, వైస్ చైర్మన్‌గా బత్తిని లక్ష్మయ్య ,ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి అం జయ్య,కార్యదర్శిగా కొమిరెల్లి విటల్‌రెడ్డి, కార్యదర్శులుగా ఉప్పుల రాజలింగం, జక ౦ ౭ల ఉప్పలయ ్యలతోపాటు కార్యవర్గ సభ్యులుగా తీగల గిరిధర్‌రెడ్డి,యాస ముత్తారెడ్డి, భూ రెడ్డి సంజీవరెడ్డి,అనంతుల వెంకన్న, ఇమ్మిరెడ్డి లింగారెడ్డి,కాప రవికుమార్, యాస శ్రీనివాస్‌రెడ్డి,బండపల్లి సాగర్, దేవిరెడ్డి నర్సి రెడ్డిలు ఎన్నియయ్యారు.

# ఘనంగా ప్రారంభమైన దేవి నవరాత్రోత్సవాలు

## అమ్మవారికి బంగారు పుస్తెలతాడు బహుకరణ

పెన్‌పహాడ్,3అక్టోబర్,ప్రభాతవార్త:



దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కనకదుర్గదేవి అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకున్నారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో కనకదుర్గ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కేసరి కోటిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు వేదపండితులు సత్యనారాయణ శర్మ చేతులమీదుగా ఉదయం తోరణసేవతో ప్రారంభమైన పూజలు గణపతి పూజ, పుణ్యావాచనం, పంచగవ్య ప్రాసన, రక్షాబంధన్, దీక్ష ధారణ తదితర పూజలు నిర్వహించగా, మొదటిరోజు అమ్మవారు రజత కవచాలంకృత దేవిగా భక్తులకు ధర్మనమిచ్చింది. గ్రామానికి చెందిన నూకల వెంకటేశ్వర్లు పుష్ప దంపతులు లక్ష రూపాయల విలువ చేసే బంగారు పుస్తులతాడును అమ్మవారికి బహుకరణగా అందించారు. ఈ నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 12వరకు నిర్వహించనున్నట్లు పురోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసరి శోభ రంగారెడ్డి, ఆలయ కమిటి సభ్యులు మామిడి శ్రీనివాస్, నల్లపు వెంకటేశ్వర్లు, ఏసురాజు, దుర్గయ్య, సైదులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ

నూతనకల్,3అక్టోబర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన పలు మృతుల కుటుంబాలను తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన పాల్వాయి సుధాకర్, పాల్వాయి సోమయ్యల కుటు ంబాలకు గు రువారం ఆర్థిక సహాయం అం దజేశారు. అనంతరం గ్రామానికి చెందిన మిర్యాల రాములమ్మ అనా రోగ్యంతో మృతి చెందడంతో ఆమె మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తొనుకునూరి సైదులు గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు కుంట్ల చంద్రారెడ్డి,నాయకులు కుంట్ల బుచ్చిరెడ్డి,పవన్‌రెడ్డి, ఎనగందుల సోమయ్య,పాల్వాయి పరశురాములు, సూరయ్య, శ్రీను, లింగయ్య,పవన్, మాతంగి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు డిజిటల్ కార్డు ఎంతో ఉపయుక్తం

### ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,3అక్టోబర్,ప్రభాతవార్త:



తెలంగాణ డిజిటల్ కార్డు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ఎంతో ఉపయుక్తమని ఇంచార్జ్ ఎంఆర్ఓ లాలు నాయక్,ఎంపిడివో జంజనం వెంకటేశ్వర్‌రావులు అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీకార్డు సర్వే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నాగులపాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద గురువారం అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ డిజిటల్ కార్డు సర్వే ముఖ్య ఉద్దేశం భవిష్యత్తు కాలంలో ప్రభుత్వం సంబందించిన ప్రతి పథకానికి కార్యక్రమానికి ఈ కార్డు ఎంతో ఉఉపయోగకరమని, ప్రజలందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. అనంతరం గ్రామంలో మొత్తం 183 ఇండ్లు, 639 జనాభా కలిగి ఉన్నారని, వీరిలో గురువారం 117ఇండ్లు సర్వే చేయడం జరిగిందని మిగతా ఇండ్ల సర్వే శుక్రవారం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ,ఎమ్మార్ఐ, ఆర్ఐ, పంచాయతీ కార్యదం ్శలు,సబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

### పిడి రాజ్‌కుమార్

త్రిపురారం,3అక్టోబర్,ప్రభాతవార్త:



ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ ,రేషన్ సంక్షేమ పథకాల అమలుకొరకు నిర్ధేశించిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని నాగార్జున సాగర్ నియోజకవర్గ నోడల్ అధికారి,జిల్లా గృహ నిర్మాణశాఖ పథక సంచాలకులు రాజ్‌కుమార్ అన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పనులను పరిశీలించి సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నందికొండ మున్సిపాలిటీలోని 11వ వార్డు ,మండలంలోని కొణతాలపల్లి గ్రామంలో నిర్ధేశించిన కుటుంబాల వివరాలను సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి పరిశీలి కొణతాలపల్లి గ్రామంలో200 కుటుంబాల బేస్ డేటా సర్వేలో భాగంగా గురువారం తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారిల ఆధ్వర్యంలోని సర్వే బృందాలు కుటుంబాలవారిగా సర్వే నిర్వపి ాంచారు. 27 కుటుంబాలను (మరణించినవారు. వివాహితుల) తొలగించగా, 18 కుటుంబాలను నూతనంగా సర్వే యాడ్ చేసి 53కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు తెలిపారున. నిర్ణీత సమయంలోగా ప్రభుత్వం నిర్ధేశించిన మార్గదర్శకాల మేరకు సర్వేపనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు ఏఆర్ఐ సంతోషి,సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ సహాయకులు రమేష్ ,ముత్యా మమ్మ, మహేష్,పంచాయతీ కార్యదర్శులు లక్ష్మిప్ర సా ద్,జ్యోతి, ఉన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రోత్సవాలు

త్రిపురారం,3అక్టోబర్,ప్రభాతవార్త:

దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామాలయం, విద్యానగర్ కాలనీలలో అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవి మాలధారణ చేసిన భక్తులు ప్రత్యేకంగా అమ్మవారి కార్యక్రమాల్లో స్వచ్ఛంధంగా పాల్గొని పులిహోర, పొంగలి, నిమ్మకాలను నైవేద్యంగా సమర్పించారు. అదేవిదంగా మండలంలోని పెద్దదేవులపల్లి , అంజనపల్లి, నీలాయిడగూడెం ,దుగ్గేపల్లి, మర్రిగూడెం తదితర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రోత్సవాలుఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా శ్రీ దుర్గామాత ప్రతిష్టాపన ఉత్సవం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద శ్రీ సవర్కర్ దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం అమ్మవారి ప్రతిష్టాపన ఉత్సవం, పూజా కార్యక్రమలో అఖండ దీప స్థాపన, నవగ్రహ మండపారాధన, శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రతిష్టాపన నిర్వహించారు. శ్రీ కనకదుర్గ సావర్కర్ దుర్గామాత యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అఖండ దీప స్థాపనతో కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరధ, కౌన్సిలర్ రత్నాపురం బలరాం, జాలిగం విగ్నేష్, నీలం నరసింహ, నిర్వాహకులు కమిటీ సభ్యులు పూజారి ఎర్రగుంట గోవర్ధన్, వేదమంత్రాలతో అమ్మవారి నవరాత్రులలో మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెండ శ్రీకాంత్, ఈరపాక నరసింహ, పాదరాజు సునీల్ కుమార్, శీలం సోను, ఉదరి గౌతమ్, ఎలిమినేటి రాకేష్, సందీప్ రెడ్డి, మనీష్, బండారి వెంకటేష్, ఉదయ్, తునికి సన్నీ, నమిలి నందు, పూస బన్నీ తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి వార్త

# మహిళలకు 2500 మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలి

ఆలేరు ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు 2500 మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలో ఏఐడి డబ్ల్యుఏ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్ సైతం పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని కొంతమందికి ఇచ్చి మిగతా వారికి మొండిచేయి చూపిస్తున్నారని, అర్హులైన పేదలందరికీ గ్యాస్ బండను రూ.500లకు అందించాలని, పట్టణంలో వందలాది మంది మహిళలు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, బీడీ కార్మికుల ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలు తమ బస్తీలలో ఉన్న సమస్యలపై అవగాహనతో చైతన్యంతో సమస్యల సాధన కోసం పోరాటాల్లో ముందుకు రావాలని, అప్పుడే స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని, పురుషులతో సమానంగా మహిళలు ఆర్థిక సామాజిక రంగాల్లో ముందుండాలి, అప్పుడే దేశం అభివృద్ధి వైపుకు పయనిస్తుందని, మహిళలు తమ చుట్టూ ఉన్న



వివక్షత అసమానతలపై తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఆరుట్ల కమలాదేవి స్ఫూర్తితో ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలుగా రాజబోన భాగ్య ప్రధాన కార్యదర్శిగా ఐలి చంద్రకళ ఉపాధ్యక్షురాలుగా మరిగాడి స్వరూప, సహాయ కార్యదర్శిగా అంగిరేకుల భాగ్య, కోశాధికారిగా మోరిగాడి మంజుల, కమిటీ సభ్యులుగా గనగాని భాగ్య, ఐలి అంజమ్మ, దిండి స్వరూప, ఎలగందుల పద్మ, రచ్చ, వజ్రమ్మ, మెరుగు నర్సమ్మ, లక్ష్మి, బండ్ల లక్ష్మి నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

ఆలేరు ప్రభాతవార్త:



శ్రీ కనకదుర్గ దేవి శరన్నవారాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని గురువారం స్థానిక కనకదుర్గ దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ముందుగా గణపతి పూజ స్వస్తివాచనం అఖండ దీపారాధన కలిసే స్థాపన అమ్మవారికి, ఉత్సవ మూర్తులకు అభిషేకం, రిత్విక్ గర్భణం జరిగింది. అనంతరం తీర్థప్రసాదం వితరణ చేశారు. మహా పూజ మహా నివేదిత హారతి తీర్థప్రసాద జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బేతి రాములు, కౌన్సిలర్ చింతల పని సునీత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, బీజేపీ పట్టణ అధ్యక్షులు నంద నగేష్, కమిటీకారి గోపి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీ రేట్లకే వంటగ్యాస్ సిలిండర్లు డోర్ డెలివరీ చేయాలి

గుండాల ప్రభాతవార్త:

ఎమ్మార్పీ ధరలకే వంటగ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు డోర్ డెలివరీ చేయాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పెద్ద పడిశాల గ్రామ శాఖ మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీలు ఒక్కొక్క 14.2కిలోల వంటగ్యాస్ సిలిండర్లను రూ.867 డోర్ డెలివరీ చేయాల్సి ఉండగా రూ.30 నుండి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గ్యాస్ ఏజెన్సీ గోదాముల వద్ద రూ.870లకు విక్రయిస్తుండగా డీలర్ల ఆదేశాల మేరకు డోర్ డెలివరీ పేరుతో వినియోగదారుల నుండి అదనంగా రూ.50లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అధిక ధరలకు వంట గ్యాస్ సిలిండర్లు విక్రయిస్తున్నారనే విషయం బహిరంగ రహస్యం అయినప్పటికీ మోత్కూర్ సివిల్ సప్లై అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ సప్లై చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్



పార్టీ ప్రజల హామీ అమలు చేయకపోగా అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ శాఖ, సివిల్ సప్లై అధికారులు వెంటనే స్పందించి అధిక ధరలకు విక్రయిస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, మల్లెబోయిన బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, శాఖాపురం యాకన్న, లింగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు స్వీకరించి యు.అరుంధతి

భువనగిరి ప్రభాతవార్త:



జిల్లా పౌర సంబంధాల అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించి యు.అరుంధతి మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిశారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అడిషనల్ పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో వీరు హైదరాబాద్, మేడ్చల్ మల్కాగిరి జిల్లాలో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.

## అక్రమ దర్గా నిర్మాణంపై అధికారులు స్పందించలేరు

### -బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరిన బజరంగ్ దళ్



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు అక్రమ దర్గా నిర్మాణం చేస్తున్నారని పరుమార్లు ఎంపీడీఓ, తహసిల్దార్ల దృష్టికి తీసుకొచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు బజరంగ్ దళ్ నాయకులు గురువారం తెలిపారు. షెడ్డు నిర్మాణం చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బజరంగ్ దళ్ నాయకులకు చెప్పడం జరిగిందని అన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామ పంచాయితీ పరిధిలో గల రెయిన్ ఇ ండస్ట్రీయస్ ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో గురువారం దసరా నవరా త్రుల కార్యక్రమంలో భాగంగా సహస్రనామ అర్చనలు, పంచామృతాభిషేకములు, హారతులు, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు అత్యం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో స్వర్ణ యాజి వెంకటనారాయణ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:





రోటరీ క్లబ్ భువనగిరి ఆధ్వర్యంలో గురువారం అనాజిపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో క్యాన్సర్, స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, దంత పరీక్షలు నిర్వహించి 209 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి ఉచిత మందులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీసీపీ రాజేష్ చంద్ర, జిల్లా విద్యుత్ శాఖ అధికారి సుధీర్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో ఎన్.శోభ రాణి, టీఆర్‌డీఓ పిడి నాగిరెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కె.నర్సింగరావు, కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్ బండారు శ్రీనివాసరావు, కోశాధికారి ఐటికాల దేవేంద్ర చారి, పడమటి జగన్మోహన్ రెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్ పాల్గొన్నారు.

## భువనగిరిలో డిజిటల్ సర్వే ప్రారంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన డిజిటల్ సర్వే గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో, అధికారులు, వార్డు అధ్యక్షులు సాయికిరణ్ పాల్గొని ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు.



# వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు ప్రారంభం

### విజయదుర్గ ఆలయంలో ప్రత్యేక హోమాలు, అభిషేకాలు

*నేరేడుచర్ల అక్టోబర్ 3 ప్రభాతవార్త*



దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా స్థానిక విజయదుర్గ, అన్నపూర్ణ, విశ్వేశ్వర ఆలయ ప్రాంగణాల్లో ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాన్ని ఉంచారు. అంతకుముందు దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలోని పుర వీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. విజయదుర్గ ఆలయంలో తొలిరోజు అమ్మవారిని శ్రీబాల త్రిపురసుందరీదేవిగా అలంకరించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు సాంప్రదాయబద్ధంగా అమ్మవారి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేయగా ఎస్ఐ రవీందర్ నాయక్ ఉత్సవాలను ప్రారంభించారు. విజయదుర్గ ఆలయంలో



ప్రత్యేక హోమాలు, అభిషేకాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో దుర్గామాత బాల త్రిపురసుందరీదేవిగా దర్శనమివ్వగా ఉగ్రదండి శివప్రసాద్ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మున్సిపాల్టీ పరిదిలోని నర్సయ్యగూడెంలో దుర్గామాతమండపం వద్ద వేడుకలను మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటి సభ్యులు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, కొణతం చినవెంకటరెడ్డి, రాచకొండ రాంమోహన్‌రావు, నాగండ్ల శ్రీధర్, కట్ట గణేష్, మానుకొండ మాధవరెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, యారవ సురేష్, కర్రి సూర్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, చిత్తలూరు సైదులు, కృష్ణారెడ్డి, పిచ్చిరెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, చారి, బాల వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడిపై ఖండన

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త*

రాజ్యాంగ చట్టాల నిబంధనలకు లోబడి పని చేస్తున్న న్యాయవాదులపై దాడిని ఖండిస్తున్నామని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పలువురు న్యాయవాదులు అన్నారు. గురువారం పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హైద్రాబాద్ నాంపల్లి కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఎం.ఎ.ఖలీల్‌పై మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌కు చెందిన పోలీసులు దురుసుగా ప్రవర్తించడమే కాకుండా భౌతికదాడి చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా కోర్టు ముందు నిరసన తెలుపుతూ పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కొరకు ప్రత్యేక చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. హైద్రాబాద్‌లో న్యాయవాదిపై దాడి చేసిన మాదన్నపేట పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధడిమాండ్లతో కూడిన



వినతిపత్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు జిట్టా శ్యాంకుమార్, మారుతిప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, జక్కుల నాగేశ్వరరావు, చెనగాని యాదగిరి, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, సుంకరి ప్రదీప్తి, కొట్టుసురేష్, రామలక్ష్మారెడ్డి, పాలేటి శ్రీనివాసరావు, మీసాల అంజయ్య, గోపినాధ్, వట్టికూటి అం జయ్య, రమణారెడ్డి, రామినేని వెంకటేష్, కమతం నాగార్జున, బాణోతు శ్రీనివాస్‌నాయక్, బుడిగె నరేష్, సైదాహుస్సేన్, పిడమర్తి చంద్రయ్య, గొట్టె ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉద్యమంలో మరణించిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### - సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల డిమాండ్

### - కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త*

ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని లకింపూర్‌కేరి రైతు ఉద్యమంలో మృతి చెందిన రైతుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం ప్రకటించి వారిని ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నాయకులు హుజూర్‌నగర్ ఇందిరాచౌక్‌లో గురువారం కొవ్వొత్తుల ర్యాలీతో అమర రైతులకు నివాళులు అర్పించి డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా ఐక్య రైతుసంఘాల నాయకులు మాట్లాడుతూ 2021 సంవత్సరం అక్టోబర్ 3న కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నల్లచట్టాలను నిరసిస్తూఉద్యమిస్తున్న రైతులపై నాటి కేంద్ర మంత్రి అజయ్‌మిశ్రా కొడుకు ఆశీష్‌మిశ్రా తన వాహనంతో తొక్కించి నలుగురు రైతులను, ఒక జర్నలిస్ట్‌ను చంపాడని అన్నారు. ఈ విషయంలో బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతోపాటు




కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వడంతోపాటు కారకులైన వారిపై కేసు నమోదు చేసి కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నంపెట్టే రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలని, రైతులను ఆదు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య రైతు సంఘాల నాయకులు కొప్పోజు సూర్యనారాయణ, పల్లె వెంకటరెడ్డి, కంబాల శ్రీనివాస్, దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటేశ్వర్లు, వట్టెపు సైదులు, జడ శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, ఎల్లావుల రమేష్, జట్టి ప్రసాద్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, జక్కుల శ్రీనివాస్, మీసాల గాంధీ, మామిడి నర్సయ్య, కుడితొట్టి స్వామి, మురళి, పాశం వెంకటనారాయణ, చిన్నం వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక ప్రపంచానికి దిక్సూచి కమ్యూనిజమే

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త*

నవతర ఆధునిక ప్రపంచానికి దిక్సూచిగా కమ్యూనిజం మారే అవకాశం ఎంతో దూరంలో లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. మండలంలోని శ్రీనివాసపురం గ్రామశాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దోపిడి ఎక్కడ ఉంటే ప్రశ్నించే తత్వం అయినా కమ్యూనిజం అక్కడ ఎదుగుతు పేద, బడుగు వర్గాల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో మార్క్సిస్ట్ నేత అమరకుమార దిసనాయక గెలుపొందడం పెట్టుబడిదారీ దేశాలకు చెంపపెట్టుగా పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఇప్పుడున్న మతతత్వం రూపుమారిపోయి సెక్యులరిజం అభివృద్ధి చెందుతుందని అందుకోసమే కమ్యూనిస్ట్ మార్క్సిస్ట్ పార్టీ పోరాడుతుందని ఆయన అన్నారు. గ్రామశాఖ గత మూడు సంవత్సరాలుగా చేసిన పార్టీ కార్యక్రమాలను చర్చించుకొని భవిష్యత్ ఉద్యమ ప్రణాళికను రూపొందించుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శిగా మదూరి నర్సింహాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్, శ్రీరాం, తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహ, తంగెళ్ల గోపరాజు, వెంగళరెడ్డి నారాయణరెడ్డి, శాఖమూరి శేషగిరిరావు, పారుపల్లి శ్రీను, శశికళ, వెంకటేశ్వర్లు, పోలెబోయిన సురేష్, కుక్కడపు వెంకటేశ్వర్లు, కట్ట చినగోపాలరావు, బిందు, చిట్టెమ్మ, కుమార్, వెంగళరెడ్డి, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




హుజూర్ నగర్ వార్త

## ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ పండితులతో కలశ ప్రతిష్ట చేసి అమ్మవారిని రజిత కవచలంకృత బాల త్రిపురసుందరీదేవి రూపంలో చక్కగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు మాట్లాడుతూ నిర్మలమైన మనసు నిత్య సంతోషానికి చిహ్నమని పేర్కొంటూ బాల్యం దైవత్వంతో సమానమని చెప్పే విధంగా ఈరోజు అమ్మవారిని బాలత్రిపురసుందరిగా భక్తులకు దర్శన మిస్తారని తెలిపారు. అమ్మవారిని దర్శిస్తే అన్ని అవాంతరాలు దూరమై ప్రశాంత చిత్తం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ భక్తులచే లలిత సహస్రనామ పారాయణము, అన్నమయ్య భజన మండలి బృందం భక్తి గీతాలు పాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, దేవస్థాన పాలకవర్గం, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## 3వ వార్డులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని 3వ వార్డులో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. వార్డులో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని బాలత్రిపుర సుందరీదేవి రూపంలో అలంకరించి మహిళ భక్తులు, వార్డు పెద్దలు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు స్థానిక ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిరోజు పూజ కార్యక్రమాలు పెద్ద సంఖ్యలో మహిళ భక్తులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళ భక్తులు, వార్డు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని ఊరేగింపుగా తీసుకు వచ్చి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు.

## ప్రకృతిని పూజించే తీరొక్క పూవుల పండుగ బతుకమ్మ

### - డిప్యూటి డిఎం అండ్‌హెచ్‌వో నిరంజన్

*హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 3 ప్రభాతవార్త*

ప్రకృతిలోని పూవులతో దేవతలను కొలిచే ఆడపడుచులు అంగరంగ వైభవంగా జరిపే పండుగ బతుకమ్మ పండుగ అని డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌వో నిరంజన్ అన్నారు. గురువారం మండలంలోని లింగగిరిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు రంగు రంగుల బతుకమ్మలను రూపొందించి నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగలో వైద్య సిబ్బంది పాల్గొని బతుకమ్మ సంబరాలను నిర్వహించడం ఎంతో బాగుందన్నారు. ఈ పండుగ సందర్భంగా అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు పుష్పలత, కళ్యాణి, శ్రీప్రియ, ఆరీఫ్, సిహెచ్‌వో పద్మ, సూపర్‌వైజర్ ఇందిరాల రామకృష్ణ, నూర్జహాన్‌బేగం, ఉదయగిరి శ్రీనివాస్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# న్యాయవాదిపై దాడిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు

*తుంగతుర్తి 03 ప్రభాతవార్త*

నాంపల్లి కోర్టు న్యాయవాది ఎం.ఏ.ఖలీల్‌పై పోలీసుల దాడిని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోషియేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల తరచుగా న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. నాంపల్లి కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాది ఎం.ఏ.ఖలీల్‌పై మాదన్నపేటకు చెందిన పోలీసులు అకారణంగా కొట్టి గాయపరిచిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలం పోలీసులు న్యాయవాదులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం అరికట్టి న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు జిల్లా



కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పర్వీన్, న్యాయవాదులు బానోత్ ప్రతాప్, జిలకర చంద్రమౌళి, గుగులోత్ రాజారాం, బానోత్ సతీష్, వేల్పుల అనిల్‌కుమార్, వజీర్, వంగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు రాష్ట్రంలో చెన్నైలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మందుల సామెల్

*తుంగతుర్తి 03 ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తమిళనాడు రాష్ట్రాన్ని తాకాయి. బుధవారం చెన్నైలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం తరఫున తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతో అక్కడ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. ఒకవైపు డీజెల హోరుతో తెలంగాణ ప్రజల బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ వారితో పాటు చెన్నైకి చెందిన వారు కూడా ఈ సంబరాల్లో భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లా పాపలు మహిళలు యువతులు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి అంతా ఒకచోట చేరి ఆటపాటలతో హోరెత్తించారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి సందడి చేశారు. చెన్నైలో తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పారు. తెలంగాణ జిల్లాకు చెందిన వరంగల్ నల్గొండ జిల్లాలకు చెందిన వందలాది కుటుంబాలు గత 20 సంవత్సరాల క్రితం చెన్నై వెళ్లి అక్కడే వ్యాపార రీత్యా స్థిరపడ్డారు. వారంతా కులాలకు అతీతంగా తెలంగాణ సంఘాన్ని ఏర్పాటు చేసి ఎంతో అట్టహాసంగా గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నారు. అంతేకాక ఆ రాష్ట్రంలో తెలంగాణ సంస్కృతిని చాటి చెబుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సంప్రదాయాలను ఇతర రాష్ట్రాలకు తెలియజెప్పుతున్న తెలంగాణ ప్రాంత వాసులు అదృష్టవంతులని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి నలు దిశలా వ్యాపింపజేయడం పట్ల ఆయన చెన్నై రాష్ట్రంలో ఉన్న తెలంగాణ ప్రజలను అభినందించారు. జీవనోపాధి కోసం చెన్నైలో జీవిస్తున్న తామంతా తెలంగాణ ప్రాంత వాసులమని భావన కలిగి ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



తెలంగాణలో ప్రజా పాలన నడుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. తాను గతంలో రెండు పర్యాయాలు ఉత్సవాలకు హాజరయ్యాయని తెలిపారు. ఈ సంబరాలు నిర్వహించిన నిర్వహణ కమిటీకి గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరఫున 3 లక్షల రూపాయలు అందాయని అన్నారు. తాను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు దేవాదాయ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి ఆర్థికసాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శేఖర్‌బాబు, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్, పానుగంటి నరసింహారెడ్డి, అడ్డగూడూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగయ్య యాదవ్, ముదిరాజ్ సంఘం నాయకులు బుంగపట్ల యాకయ్య, మందుల భానుకుమార్, చెన్నై తెలంగాణ బతుకమ్మ సంబరాల కమిటీ అధ్యక్షులు పరుశరాములు, శ్రీనివాస్, గిరి ముదిరాజ్, షఫీ, నరసింహా, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా బెజ్జల శ్రీనివాస్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



భువనగిరి మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం సందర్భంగా మండల పరిధిలోని సురేంద్రపురిలోని నిత్య అన్నదాన సత్ర భవనంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బెజిగం సంతోష్ కుమార్‌లు పాల్గొని, అధ్యక్షులుగా బెజ్జాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ములుగు రాజేశ్వర్, కోశాధికారిగా దాచేపల్లి వెంకటేశం, యూత్ అధ్యక్షులు ములుగు నాగేందర్, మహిళా అధ్యక్షురాలుగా ఎన్.శైలజ చందు, ఉపాధ్యక్షులు, కార్యేవర్గ సభ్యులుగా గాదె లక్ష్మణ్, కొత్తపల్లి కృష్ణ, గంప రామాంజనేయులు, పంతంగి నాగరాజు, నంగులూరి సత్యనారాయణ, బెజ్జల దయాకర్, ములుగు వెంకటేశం, వంగపల్లి శ్రీనివాస్, గందె వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేశారు.

# కన్నుల పండువగా అటుకుల బతుకమ్మ

*మేళ్లచెరువు అక్టోబర్ 3 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో, శ్రీనగర్ కాలనీలో, సువర్ణ కాలనీలో, ప్రియానగర్ కాలనీలో, అన్ని గ్రామాలలో గురువారం అటుకుల బతుకమ్మ ఉత్సవ సంబ రాలు కన్నుల పండువగా జరిగాయి. బతుకమ్మ తల్లికి సప్పిడి పప్పు, బెల్లం, అటుకులు నైవేద ్య ప్రసాదములు ఆరగింపు చేసి మహిళలందరికీ పంపిణీ చేశారు. త దుపరి స్థానిక చెరువుల్లో శాస్రోక్తంగా, సాంప్రదాయంగా బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వపి ంచారు. ఈ కార్య క్రమాల్లో భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.






# మంత్రలా నెపంతో వ్యక్తిపై దాడి

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీకి చెందిన వ్యక్తి వంత్రాలు చేస్తున్నాడనే నెపంతో నలుగురు వ్యక్తులు అతనిపై దాడి చేసిన సంఘటన గురువారం జరిగింది. ఎస్ఐ వి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం పీట్ల పరుశరాములు ఇంట్లో పూజలు చేసుకోని బహిర్భూమికి వెళ్లి వస్తుండగా కాలనీకి చెందిన వేముల యాదమ్మ, రాములు, శంకర్, రాజు కలిసి పరుశరాములును స్తంభానికి కట్టివేశారని స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి పోలీసులు చేంుకోని పరుశరాములు ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందిన కాలంలో మూఢనమ్మకాలను ఎవరు నమ్మొద్దని ఇలాంటి సంఘటనలకు పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్వరలో కాలనీలో మూఢనమ్మకాలపై కళాజాత కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

# మున్సిపాలిటీలో డిజిటల్ సర్వే

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ సర్వేకు కావాల్సిన వివరాలు గృహ యజమానులు సర్వే చేసి సిబ్బంది వివరాలను అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. డిజిటల్ సర్వేకు సంబంధించి తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డును ఎంపిక చేసినందున ఆ వార్డులో సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించి వివరాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సర్వేలో గృహ యజమానులు తమ కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డు వివరాలు, వయసు, ఫోన్ నెంబర్లు ఇచ్చి ఫోటో దిగాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిడి బుచ్చిబాబు, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఓ లాజర్, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పాత గ్రామంలో మరియు తిరుమలగిరి తెంలగాణ చౌరస్తాలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు గురువారం నాడు మొదలయ్యాయి. గురువారం నుండి తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేసి అనంతరం నిమజ్జనం చేస్తారు. నిర్వాహకులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాత నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీబాల త్రిపుర సుందరీదేవిగా పూజలు అందుకున్న దుర్గాదేవి

మేళ్లచెరువు అక్టోబర్ 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగో పాల స్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంబ లింగేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం దసరా నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శ్రీబాల త్రిపుర సుందరీ దేవి అలంకరణతో దుర్గాదేవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, గుడి సేవలు, దైవనామ స్మరణ భజనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి,



కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, చాగంరెడ్డి గోవిందరెడ్డి, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కింటాకు 500 బోనస్ ఇవ్వాలి-కలెక్టరేట్‌లో వినతి**

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

పట్టణ కేంద్రంలో భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తీర్మానం చేశారు. జిల్లా పరిధిలోని రైతులు పాడే పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, గత మూడు నెలలుగా పాల బిల్లులు చెల్లించకపోవడంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా లీటర్‌కు రూ.5 బోనస్‌తో పాటు బకాయి పడ్డ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని, వానాకాలం పంటలు కొత్తలకు సిద్ధంగా ఉన్న కారణంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులు పండించిన ప్రతి



పంటకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాలుకు 500 బోనస్‌తో చెల్లించాలని తీర్మానం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో తీర్మానం చేసిన కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షులు పోకల శ్రీనివాస్, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌కు పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) మంజూరు

**- భవన నిర్మాణం కోసం రూ.14.35 కోట్లు నిధులు విడుదల**
**- కళాశాలకు ప్రిన్సిపాల్‌తోపాటు 22 పోస్ట్‌లు మంజూరు**
**- 5 ఐ.టి.ఐ కోర్సుల్లో 216 మందికి అవకాశం**
**- మరోసారి హుజూర్‌నగర్ అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కృషి**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నియెజకవర్గ కేంద్రంలో పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ కళాశాల) అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు గురువారం అందించారు. పారిశ్రామిక సంస్థనిర్మాణానికి రూ.14.35 కోట్లు నిధులు విడుదల చేసి పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద కళాశాల ఏర్పాటు చేయడానికి త్వరలో శంకుస్థాపన పనులు చేయనున్నారు. మంత్రి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన ఈ ఐ.టి.ఐ కళాశాలలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్, డీజిల్ మెకానిక్, వెల్డర్ మెకానిక్ వంటి 5 కోర్సులు మంజూరు చేయడంతోపాటు శిక్షణ పొందడానికి ప్రతి ఏడాది 216 మంది విద్యార్థులకు అడ్మిషన్లు అనుమతి ఇప్పించారు. కళాశాల నిర్వహణ కోసం ఒక ప్రిన్సిపాల్‌తోపాటు 22 మంది టీచింగ్, నాన్ టీచింగ్ కళాశాల సిబ్బంది పోస్టులను మంజూరు కోసం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఒప్పించి అనుమతి ఇప్పించారు. అంతే గాకుండా గతంలో రామస్వామి గట్టువద్ద మంజూరు చేయించిన అడ్వాన్స్ స్కిల్ ట్రెనింగ్ సెంటర్ సమీపంలో ఈ ఐ.టి.ఐ పారిశ్రామిక శిక్షణ సంస్థ భవనం నిర్మించి వచ్చే విద్యా సంవత్సరం తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## నిత్యం అదే తీరు కార్యాలయంలో కనపడరు

**- సమయపాలన పట్టని ఆర్ అండ్ బి అధికారులు**
**- పని చేయని అధికారుల సెల్ నెంబర్లు**

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న రహదారి బంగ్లా సమీపంలో ఉన్న ఆర్‌అండ్‌బి కార్యాలయంలో ఎప్పుడు చూసినా అధికారులు కనిపించని పరిస్థితి ఉంది. కార్యాలయంకు గురువారం 11 గం.ల సమయంలో ప్రభాతవార్త ప్రతినిధి వెళ్లగా డీఈ కార్యాలయం తాళం వేసి ఉండగా విషయం తెలుసుకోవడానికి కార్యాలయం నోటీస్ బోర్డులో ఉన్న ఆర్ అండ్ బి డిఈ, ఏఈలకు ఫోన్ చేయగా అవి పని చేయడం లేదు. స్థానికంగా ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉన్నారు. అధికారులు ఎక్కడ అని ప్రశ్నిస్తే ఫీల్డ్ వర్క్‌కు వెళ్లారని సమాధానం ఇచ్చి తప్పుకున్నారు. ఇది ఇక్కడ నిత్యం జరిగే తీరు. ఈ కార్యాలయంలో అధికారులు అమావాస్యకు, పున్నానికి ఒకసారి వచ్చి వెళుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇక్కడ అధికారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. నోటీస్ బోర్డులో ఉన్న ఫోన్ నెంబర్లు పనిచేయవు, అధికారులు కార్యాలయానికి రారు. ఈ తీరు మారదా అంటూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండి శాఖపరమైన సేవలు అందించాలని అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే సెల్ నెంబర్లలో సంప్రదించే విధంగా ఉండాలని పలువురు కోరుతున్నారు.



## సకల దేవీ దేవతల స్వరూపంగా గోమాత

మేళ్లచెరువు అక్టోబర్ 3 ప్రభాతవార్త



మండలంలోని ప్రియా నగర్ కాలనీలో గల గోశాలలో దసరా నవరాత్రి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా గో మాతకు పసుపు, కుంకుమలతో , సహస్రనామాలతో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు జ్యోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య మాట్లాడుతూ గోమాత సకల దేవీ దేవతల స్వరూపమని, ప్రతిరోజు గోవును పూజించాలని, ప్రతి ఇంట్లో గోమాత ఉండాలని, ప్రతినిత్యం గోమాతకు ఆహారం (దాణ) సమకూర్చిన వారికి సకల శుభాలు కలుగుతాయనాన్నరు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఎస్ఐ ఎస్పీ కార్యాలయానికి అటాచ్..!

మిర్యాలగూడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మల్టీజోన్-2లో జరిగిన బదిలీల్లో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని వాడపల్లి ఎస్ఐగా పనిచేస్తున్న ఇరుగు రవిని నల్లగొండ ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు అదేశాలు జారీ చేశారు. కాగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టికొద్ది కాలమే అయినప్పటికీ పలు అవినీతి అరోపణలపైన బదిలీ అయినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి

## డిజిటల్ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

మద్దిరాల, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



తెలంగాణ డిజిటల్ కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ ఫ్యామిలీ కార్డు కోసం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో గురువారం పైలెట్ ప్రాజెక్టు కింద ఇంటింటి సర్వే నిర్వహించగా వారు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో అప్పారావు, తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎపీఎం మైసయ్య, పంచాయతీ కార్యదర్శులు పుష్ప, ఉమా, రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లిలో ఘనంగా సప్తదశ కుంభారోహణం

మఠంపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వ లక్ష్మినర్సింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచు లక్ష్మి భక్త ప్రహ్లాద సహిత యోగానంద లక్ష్మినర్సింహస్వామివారికి ప్రయాహ్నిక దీక్షగా వైఖానస శాస్త్రానుసారం పవిత్రోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం 8 గం.లకు ఆలయంలో అగ్ని ఆరాధనలు, పూర్ణాహుతి, పవిత్ర



సప్తదశ కుంభారోహణం, శాంతి కళ్యాణం, ఆచార్య సన్మానం తదితర పూజా కార్యక్రమాలు యాజ్ఞీక నిర్వాహకులు ఆగమ ప్రవర బొర్రా వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో అలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పావలా వడ్డీ అందేదెప్పుడో..?

## చండూరు మున్సిపాలిటీకి చేరని పావలా వడ్డీ

## మూడేళ్లుగా అందని వడ్డీలేని రుణబకాయి

## చండూరు మహిళలకు అందని వైనం

## స్వశక్తి మహిళలకు అందని ప్రోత్సాహకాలు



**చండూరు,3అక్టోబర్,ప్రభాతవార్త:** స్వశక్తి మహిళలను రుణ విముక్తి చేయడంతోపాటు ఆర్థికంగా ఆదుకునేందకు ప్రవేశపెట్టిన పావలా వడ్డీ వారి ఖాతాల్లో చేరడంలేదు.కొన్నేళ్లుగా పావలా వడ్డీరాక మహిళా సంఘాల సభ్యులకు ఎదురుచూపులే దిక్కయ్యాయి.గత ప్రభుత్వం పావలా ఐదేళ్ల వడ్డీ బకాయిలు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేయకపోవడంతో , కొత్త సర్కారుపై మహిళలు ఆశలు పెంచుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల వడ్డీ లేని రుణానికి సంబందించిన మొత్తాన్ని విడుదల చేసింది.బకాయిలపై స్పష్టత లేకపోవడంతో స్వశక్తి మహిళలు ఆంధోళనలో ఉన్నారు. జీరో వడ్డీ పేరుతో అధికారలు ఇచ్చిన రుణాలకు ప్రతి నెల క్రమం తప్పకుండా వడ్డీ చెల్లిస్తూ వచ్చారు. చాలామంది కిరాణం, బట్టలు,బ్యాంగిల్స్ ,టైలరింగ్, బ్యూటిషియన్, హోటల్స్ రెడీమేడ్ డ్రెస్సెస్ దుకాణాలను నిర్వహిస్తున్నారు. చండూరు మున్సిపాలిటీకి మహిళా సంఘాలకు 2018లో గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడింది. అప్పటినుండి నేటివరకు పావలా వడ్డీ చండూరు మున్సిపాలిటీలోని సంఘాలకు చేరడం లేదని సంఘ సభ్యులు వాపోతున్నారు. చండూరు పట్టణంలో 302 సమభావనా సంఘాలు ఉండగా, ఒక్క సంఘానికి కూడా పావులా వడ్డీ రాలేదని సంఘ సభ్యులు తీవ్ర ఆవేధనతో ఉన్నారు. కేవలం పావలా వడ్డీ రూరల్ ప్రాంతాలకు పరిమితమైందని పట్టణ ప్రాంతాలకు ఎందుకు రావడంలేదని సంఘసభ్యులు ఆంధోళన చెందుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో సంఘ సభ్యులు అధికారులు సూచించిన సమయానికి అందరూ కట్టుబడి ఉండి డబ్బులు నిర్ణీత కాలంలో కట్టినాగానీ పావలావడ్డీ వస్తలేదని , మేము సమభావన సంఘాలు ఏర్పడి మాకు ఏమీ లాభం అని ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి చండూరు పట్టణ ప్రాంతానికి పావలా వడ్డీ చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ - 2024 ఫలితాలు విడుదలైన సందర్భంగా భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో ఏర్పాటు చేసిన ఆయా పోస్టులకు సంబంధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సందర్శించి పరిశీలించారు. గురువారం వెన్నెల కళాశాలలో జరుగుతున్న అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన అక్టోబర్ 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటివరకు మన జిల్లాకు సంబందించి 629 అభ్యర్థులకు గాను 194 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి అయినట్లు కలెక్టర్ తెలిపారు. కమిటీల ద్వారా ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ద్వారా సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**కట్టంగూర్, అక్టోబర్ 3,ప్రభాతవార్త:** కుటుంబ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు.గురువారం ఆయన నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ప్రారంభించిన కుటుంబ డిజిటల్కార్డు సర్వే కార్యక్రమాన్ని తనిఖీచేశారు.సర్వే బృందాలకు ఇచ్చిన డేటాను ఆయన పరిశీలించి డేటాలో ఉన్న అన్ని కాలమ్స్ ను నింపాలని,ముఖ్యంగా వయస్సు విషయంలో ఆధార్కార్డు ఆధారంగా ఇప్పటి వయసును రాయాలని బృందాలకు సూచించారు.కుటుంబ సభ్యులు కొరినప్పుడు మాత్రమే వేర్వేరుగా వివరాలు నింపాలని సూచించారు.కాగా రామ చంద్రపురంలో 217 కుటుంబాలు ఉండగా, 2 సర్వే బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక బృందానికి మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, మరో బృందానికి ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్రావులు నాయకత్వం వహిస్తున్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ కట్టంగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి,ఆదాయ,కుల ధ్రువపత్రాల జారీ, తదితర అంశాలపై తహశీల్దార్, సిబ్బందితో సమీక్షించారు. తహశీల్దార్ కార్యాలయ పరిసరాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.సంవత్సరానికి మించి పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్నారు. ధరణిలో మొత్తం 850 దరఖాస్తులు పెండింగ్లో ఉండగా, ఇప్పటివరకు 800 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, తహశీల్దార్ గుతులోతు ప్రసాద్ ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్ కరణ్రెడ్డి,మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్రావు, డిప్యూటీ తహశీల్దార్ జె.సుకన్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్రెడ్డి, ఎంపిఓ చింతమల్ల చలపతి, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ పాల్గొనగా, కట్టంగూర్ నూతన ఎస్ఐ ఎం.రవీందర్ ఆధ్వర్యంలో బందోబస్తు పర్యవేక్షించారు.



# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్లో సీఎం స్పష్టం



**భువనగిరి ప్రభాతవార్త:** వరి దాన్యం సేకరణలో సన్న బియ్యానికి క్వింటాల్కు అదనంగా రూ.500 బోనస్ ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఖరీఫ్ 2024-25 వరిదాన్యం కొనుగోలుకు సంబంధించి, డీఎస్సీ సర్టిఫికేట్ వెరిఫికేషన్ నియామకం ఆర్డర్ల గురించి గురువారం హైదరాబాద్లోని సచివాలయం నుండి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి, డిజిపి ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు పోలీస్ అధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. వరిధాన్యం సేకరణలో సన్న ధాన్యానికి అదనంగా క్వింటాల్కు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడీ క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, టోకెన్ పద్ధతి పాటించాలని, రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని, ఏరోజుకు ఆరోజు ధాన్యం నాణ్యత పరీక్షించి రికార్డులో నమోదు చేయాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం వడ్లను గుర్తించే విషయంలో ఏఈఓలు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. అవసరమైన చోట కొత్తగా ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవకతవకలు జరుగకుండా ఉండాలంటే ఐకేపీ సెంటర్లకు సీరియల్ నెంబర్లు ఇవ్వాలని, అదె నెంబర్లను ధాన్యం బస్తాల మీద వేయాలని, వీటి కోసం రెవెన్యూ సెక్రేటరీలను నియమించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి కలెక్టర్లు బాధ్యత వహించాలని, 24 గంటల కాల్ సెంటర్ను ఏర్పాటు చేయాలని, ఎక్కడ ఏ రైతుకు సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం చేసే విధంగా కాల్ సెంటర్ను ఏర్పాటు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, శేఖర్ రెడ్డి, సివిల్ సప్లైయ్ జిల్లా మేనేజర్ జగదీశ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బేగంపేట 168 సర్వే నెంబర్ స్థలంపై రాచుకొంటున్న వివాదం

- జిల్లా కలెక్టర్ వద్దకు చేరిన పంచాయతీ

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలోని 168 సర్వేనెంబర్లోని కాలనీ స్థలం వివాదం జిల్లా కలెక్టర్ వద్దకు చేరింది. గ్రామస్తులు జిల్లా కలెక్టర్ను ఆశ్రయించి కాలనీవాసులకు సంబంధించిన గతంలోని ధ్రువీకరణ పత్రాలను ఆధారాలతో చూపించగా రాజాపేట మండల రెవెన్యూ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేస్తూ వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలు రాజాపేట రెవెన్యూ కార్యాలయంలో ఆఫీస్ కాపీలు లభించకపోవడం పట్ల కాలనీవాసులు, గ్రామ పెద్దలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అట్టి స్థలాన్ని కొనుగోలు చేసిన వ్యక్తి కోర్టును ఆశ్రయించి న్యాయం చేయాలని విన్నవించుకున్నాడు. బేగంపేట కాలనీ స్థల వివాదం సమస్య గ్రామం నుండి మండలానికి మండలం నుండి జిల్లా స్థాయికి చేరుకుంది. త్వరలో పరిష్కారం కాకపోతే పరిధులు దాటే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

# యాదాద్రిలో ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి అనుబంధ ఆలయమైన పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు ఉదయం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం రక్షాబంధనం, పంచగవ్యప్రాసన, అఖండ దీపారాధన కార్యక్రమాలు ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఆలయ ఈవో భాస్కరరావు, అధికారులు, అర్చకులు, పురోహితులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

